పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్

నవతెలంగాణ-మద్దూరు

ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, గృహ లక్ష్మి పథకం రూ.మూడు లక్షల నుండి రూ.ఐదు లక్షలకు పెంచాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ అన్నారు. దూళ్మిట్ట మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాళ్లబండి శశిధర్ హాజరై మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో చిచ్చు పెడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించకుండా మోసం చేస్తుందన్నారు. ఎన్నికలు, సీట్లు మీద ఉన్న ధ్యాస ప్రజా సమస్యలపై ఏమాత్రం లేదన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయమాటలు చెబుతూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న గృహ లక్ష్మీ పథకానికి రూ.మూడు లక్షలు ఏమాత్రం సరిపోవని, రూ.ఐదు లక్షలు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, నాయకులు సత్యనారాయణ, ప్రసాద్, సిద్దులు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం 16 జూన్ 2023

హరితహారం సాగేనా..



వర్షాభావ పరిస్థితుల వల్ల పంటల సాగే కాదు.. హరితహారం మొక్కలు నాటే పని కూడా సాగేట్లులేదు. ప్రతి ఏటా జూన్ మాసంలో వర్షాలు కురియగానే మొక్కలు నాటుతారు. ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావడంతో హరిత హారం కార్యక్రమంలో లక్ష్యం చేరుకోవడం ఏ మేరకు సాధ్యమో చూడాలి. ఎండల తీవ్రత వల్ల నాటిన మొక్కలకు నీటి ఎద్దడి ఏర్పడింది. చాలా గ్రామాల్లో మొక్కలు నీళ్లు పెట్టే కార్యక్రమం కొనసాగట్లేదు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా హరిత హారం కార్యక్రమానికి సిద్ధం చేశారు. సంగారెడ్డి జిల్లాలో 647 గ్రామ పంచాయతీల్లో 639 పల్లె ప్రకృతి వనాలున్నాయి. జిల్లా అంతటా 3546500 మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. సిద్దిపేట జిల్లాలో 499 గ్రామ పంచాయతీలకు గాను 450 పల్లె ప్రకృతి వనాలున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఈ సారి 40.50 లక్షల మొక్కలు నాటాలని ప్రణాళికలు తయారు చేశారు. మెదక్ జిల్లాలో 469 గ్రామ పంచాయతీలకు గాను 445 పల్లె ప్రకృతి వనాలున్నాయి. ఇక్కడ కూడా 20.40 లక్షల మొక్కలు నాటే అవకాశముంది.

వర్షాభావ పరిస్థితులు ఆటంకం

వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున హరిత హారం కార్యక్రమానికి ఆటంకం ఏర్పడే అవకాశముంది. జూన్ మాసంలో వర్షాలే కురిసే పరిస్థితి కనిపిస్తలేదు. నైరుతీరుతు పవనాలు ఇప్పట్లో రాష్ట్రానికి వచ్చే అవకాశంలేదని వాతా వరణ శాఖ వెల్లడించింది. జూన్ మాసమంతా వర్షాల్లేకపోతే జులైలో కూడా ఆ ప్రభావం కొనసాగవచ్చు అంటున్నారు. కాలం ఆలస్యమైతే ఆగస్టు 15 నాటికి కూడా సాధారణ వర్షాపాతం నమోదు కాకపోతే తీవ్రమైన కరువు పరిస్థితుంటాయనే భావన రైతులు వ్యక్తం చేస్తున్నారు. హరితహారం కింద మొక్కలు నాటేందుకు గ్రామ, మండల, మున్సిపల్, జిల్లా స్థాయిలో టార్గెట్స్ విధించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు వీలుగా ప్రకృతి పల్లె, పట్టణ వనాల్లో మొక్కలు పెంచారు. పండ్ల రకాలు, ఇతర మొక్కల్ని నాటేందుకు సరిపడ మొక్కలు పెంచారు. వాటిని తీసుకెళ్లి ఖాళీ స్థలాల్లో నాటాలంటే వర్షాలు కురియాలి. మొక్కలు నాటిన తర్వాత నీటి లభ్యత ఉంటే తప్ప మొక్కలు బతికే అవకాశంలేదు. వర్షాల జాడకనిపించట్లేదు. ఇప్పటికే నాటిన మొక్కలకు నీటి ఎద్దడి ఏర్పడి వాడుపడుతున్నాయి. చాలా చోట్ల మొక్కలకు గ్రామ పంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పథకం కింద నీళ్లు పోయించాలి. గ్రామ పంచాయతీకి ట్యాంకర్ ఉన్నందున సిబ్బందిని పెట్టి నీళ్లు పట్టాలి. జిల్లాల్లో చాలా గ్రామాల్లో ఇప్పటికే నాటిని మొక్కలకు నీళ్ల పట్టే కార్యక్రమం



కొనసాగట్లేదు. నాటిని మొక్కల్లో 80 శాతం బతికేలా చూడాలి. అలా చూడని పక్షంలో సర్పంచ్‌లు, కార్యదర్శులు, మున్సిపల్ చైర్మన్లు, కమీషనర్లు, ఇతర అధికారులపై చర్యలు తీసుకోబడుతుందని సీఎం కేసీఆర్ ప్రకటించారు. ఇన్నాళ్లుగా కొనసాగుతున్న మొక్కలు నాటే కార్యక్రమంలో మొత్తం నాటిన మొక్కల సంఖ్య...ప్రస్తుతం బతికున్న చెట్ల సంఖ్యను చూస్తే సగం కూడా బతికిన పరిస్థితిలేదు.

9వ విడత హరితహారం

రాష్ట్రం ఏర్పడి తొమ్మిదేళ్ల పూర్తయ్యాయి. సీఎం కేసీఆర్ చెట్లను పెంచే కార్యక్రమానికి ప్రాధాన్యత ఇచ్చి హరిత హారం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, గ్రామాల్లో అంతర్గత రోడ్లకు ఇరువైపులా, విద్యా సంస్థలు, చెర్వు కట్టలు, ఇతర ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. వృక్షమాల పేరిట సింగూరు, మంజీరా, నల్లవాగు, నారింజ ప్రాజెక్టు సమీపం, పరీవాహక ప్రాంతాల్లో మొక్కలు నాటి పెంచనున్నారు. సిద్దిపేట జిల్లాలో మల్లన్న సాగర్, రంగనాయకసాగర్ ఇతర ప్రాజెక్టుల పరివాహక ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతోంది. 2015 నుంచి హరిత హారం కార్యక్రమం ప్రారంభమైంది. అలా తొమ్మిదేళ్లుగా ప్రతి ఏటా మూడు జిల్లాల్లో కలిపి 10 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికే అధికారుల లెక్కల ప్రకారం అటవీ శాఖ, ఇతర శాఖల పరిధిలో కోటి మొక్కల వరకు నాటినట్లు గణాంకాలు చెబుతున్నారు. ఇందులో 80 శాతం మొక్కలు బతికి చెట్లుగా పెరిగితే ఉమ్మడి మెదక్ జిల్లా ఇప్పటికే పచ్చని గొడుగు తొడిగేది. రికార్డుల్లో నాటిన మొక్కలన్నీ భూమి మీద బతికి పెద్దవి అవుతున్న పరిస్థితిలేదు. వాస్తవ పరిస్థితిలో 40 శాతమే బతికినట్లు పర్యావరణం కోసం పనిచేస పామాజిక కార్యకర్తలు పేర్కొంటున్నారు. మొక్కల్ని నాటేందుకు ఇచ్చిన ప్రాధాన్యత వాటిని సంరక్షించేందుకు ఇవ్వడంలేదనే చెప్పారు.

ప్రతి జిల్లాలక్ష స్వచ్ఛ బడి

ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

నవ తెలంగాణ - సిద్దిపేట



పట్టణంలో తడి, పొడి, హానికరి చెత్త సేకరణ, వాటి మూలంగా కలిగే లాభాలు, నష్టాలు వివరాలతో కూడిన అంశాలను వివరించేందుకు సిద్దిపేటలో నిర్మించిన స్వచ్ఛబడి బాగుందని, రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో త్వరలోనే స్వచ్ఛ బడులను ఏర్పాటు చేస్తానని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. పట్టణంలోని స్వచ్ఛ బడిని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి హరీశ్ రావుతో కలిసి గురువారం రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సందర్శించారు. సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేయబడిన స్టీల్ బ్యాంక్, ఋతుప్రేమ కార్యక్రమం, హెూం కంపోస్టింగ్ సెంటర్, సేంద్రియ ఎరువుల కేంద్రం, డిజిటల్ క్లాస్ రూమ్, మున్సిపాలిటీ వారు ఏర్పాటు చేసిన శాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మంత్రి తన్నీరు హరీష్ రావును యూ ఆర్ గ్రేట్ సార్ అని అభినందించారు. మీ కృషితో సిద్దిపేట పట్టణం దేశంలోనే అన్ని రంగాలలో నెంబర్ 1 స్థానంలో ఉందన్నారు. పట్టణంలో ఉత్పత్తి అయ్యే అన్ని రకాల చెత్తను 100 శాతం రీ యూజ్ చేద్దామని అన్నారు. పిల్లలకు లైవ్ మోడల్‌లో చెత్త సేకరణ రి యూజ్ చక్కగా చూపించారని అన్నారు. అంతకుముందు పట్టణంలోని గద్ద బొమ్మ వద్ద 87.50 కోట్ల రూపాయలతో సిద్దిపేట పట్టణంలో (అమృత్ 2.0) పథకం ద్వారా పట్టణంలో నీటి ఉపరితల ట్యాంకుల నిర్మాణం, నీటి సరఫరా పైపుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కోటిలింగాల దేవాలయం వద్ద పట్టణంలో వివిధ వార్డులలో రూ 20 కోట్లు తో చేపట్టే అంతర్గత రోడ్ల నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపన చేశారు. పట్టణం నర్సాపూర్‌లో రూ.3 కోట్ల 33 లక్షలతో కప్పలకుంట చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్, కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్వేత, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ బోర్డు సభ్యులు పాల సాయిరాం, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్లాటర్ హౌస్‌ను ప్రారంభించిన మంత్రులు

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



మండల పరిధిలోని ఇర్కోడ్ గ్రామ శివారులో రూ.6 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మోడ్రన్ స్లాటర్ హౌజ్ ను మంత్రి హరీష్ రావు తో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్లాటర్ హౌస్ లో మహిళలు తయారు చేసిన ఇర్కోడ్ నాన్వెజ్ పచ్చళ్ళు, పంచాయతీ శాఖవారి సేంద్రియ ఎరువు స్టాళ్లను ప్రారంభించారు. అనంతరం నాన్ వెజ్ పచ్చళ్ళు గురించి మహిళలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో చైర్పర్సన్ రోజా శర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్, ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, , సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి చంద్రరావు, జడ్పిటిసి శ్రీహరి గౌడ్, వైస్ ఎంపీపీ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వానాకాలంలో విత్తనాలు సరఫరా చేయాలి

సీపీఐ(ఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి



'వానాకాలం విత్తనాలు సరఫరా చేయాలి. అధిక ధరలకు పత్తి విత్తనాలు అమ్ముతున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలి. కల్తీ విత్తనాలను అరికట్టాలి. ఎరువులు, విత్తనాలను రైతులకు సకాలంలో అందించాలి' అని సీపీఐ(ఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. గురువారం కేకే భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని విత్తన కంపెనీలు ఈ ఏడాది అదును చూసుకొని ఎంఆర్‌పీ కంటే కొన్ని ఫర్టిలైజర్ షాపులు అధికంగా అమ్ముతున్నట్లు, రైతులు ఆందోళన చేస్తున్నా అధికారులు స్పందించడం లేదని అన్నారు. గత ఏడాది నకిలీ విత్తనాలు, తెగుళ్ల వలన దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచుతామని చెప్పి సరఫరా చేయడం లేదన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సన్న, చిన్న కారు రైతాంగానికి సబ్సిడీ రూపంలో ఎరువులు, విత్తనాలు అందించేవారని, ఈ మోడీ రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగానికి విరుద్ధంగా సన్న, చిన్న కారు రైతాంగానికి సబ్సిడీలను ఎత్తివేసిందని దుయ్యబెట్టారు. కాకులను కొట్టి గద్దలకు వేసినట్టు రైతులకు విత్తనాల ధరలు పెంచి, బహులా జాతి విత్తన కంపెనీలకి సంపదను దోచిపెట్టె విధంగా ధరలు పెంచుకోవడానికి కంపెనీలకి అనుమతి ఇచ్చిందని అన్నారు. మంచి కంపెనీ విత్తనాలు బ్లాక్ చేసి, విత్తనాల కొరత సృష్టిస్తూ రూ.400 నుండి రూ.500 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారులు తనిఖీలు చేసి, కల్తీ విత్తనాలు అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు ముందు జాగ్రత్తగా తనిఖీలు చేయడం, రైతులను మేల్కొల్పడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికైనా రైతులందరికీ పరిమితులు లేకుండా సరిపోయిన అన్ని విత్తనాలు, ఎరువులు సబ్సిడీలో అందజేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యాదవరెడ్డి, నాయకులు అశోక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.శరత్

నవతెలంగాణ జహీరాబాద్

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఏ శరత్ అన్నారు. గురువారం మొగుడంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన దశాబ్ది ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు గ్రామాలలో కనీస వసతులు ఉండేవి కావని, రహదారులు, మౌలిక సదుపాయాలు ఉండేది కావని, గ్రామాల్లో వ్యక్తులు చనిపోతే వారిని రోడ్డు పక్కన, పొలాల వద్ద ఖననం, దహన సంస్కార కార్యక్రమాలను నిర్వహించేవారన్నారు. వీటన్నింటిని గ్రహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని దశలవారీగా వాటిని పూర్తి చేశారని అన్నారు. జిల్లాలో 647 గ్రామపంచాయతీలో ఉంటే ఆ గ్రామపంచాయతీలో నర్సరీలను ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి ఒక మొక్కను ఇచ్చి ఈ మొక్కను నాటండి పోషించండని ప్రజలకు అవగాహన కల్పించినందువల్లనే నేడు రాష్ట్రవ్యాప్తంగా ఏడు శాతం హరితహారం పెరిగిందన్నారు. ఈ విషయాన్ని కేంద్ర సంస్థలు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు అందించాయని తెలిపారు. ట్రాక్టర్లు, ట్యాంకర్లను కొనివ్వడంతో గ్రామాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు చకచక కొనసాగుతున్నాయని అన్నారు. మొగుడంపల్లి గ్రామంలో రెండున్నర ఎకరాలలో అర్బన్ పార్కును ఏర్పాటు చేశామన్నారు. మొగుడంపల్లి గ్రామంలో సిబ్బంది సహకారంతో అన్ని రకాల కార్యక్రమాలను చేపట్టినందున 17 అవార్డులను పొందిందన్నారు. ఆయా రంగాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనుషమ్మ అధ్యక్షత వహించగా జడ్పీటిసి అరుణామోహన్ రెడ్డి, కిషన్ పవర్ లతోపాటు నాయకులు వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ఘన స్వాగతం

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ శరత్ మొగుడంపల్లి పర్యటన సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎడ్లబండపై కలెక్టర్ శరత్, జెడ్పిటిసి విజయ మోహన్ రెడ్డిలను సభావేదిక వద్దకు తీసుకెళ్లారు. కలెక్టర్ తమ గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించినందువల్ల అన్ని రకాలుగా అభివృద్ధి చెందిందని జెడ్పిటిసి విజయ మోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

పల్లెల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

నవతెలంగాణ - పటాన్ చెరు

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అన్న మహాత్మా గాంధీ మాటలను నిజం చేస్తూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి పల్లె ప్రగతిలో తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 14వ రోజు పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రగతి కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. సిద్ధి గణపతి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన హరితహారంలో మొక్కలు నాటారు. దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల హయాంలో ప్రతి గ్రామం సమస్యలకు నిలయంగా ఉండేదని అన్నారు. చిత్తడి రోడ్లు, పొంగిన మురికి కాలువలు, కూలిన ఇల్లు, చెత్తా చెదారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారిని తెలిపారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల పురోభివృద్ధికి



ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కీలక మార్పులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.ప్రధానంగా ప్రతి రోజు గ్రామంలో చెత్త సేకరించడం, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణం, సిసి రోడ్లు, వైకుంఠధామాలు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తున్నామని తెలిపారు. జనాభాకు అనుగుణంగా ప్రతి నెల గ్రామ పంచాయతీలకు నిధులు అందించడంతో పాటు పంచాయతీల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం ఆందిస్తుందని తెలిపారు.గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించడం మూలంగా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభించడంతోపాటు అంటువ్యాధులను పూర్తిస్థాయిలో తగ్గించడం జరిగిందని తెలిపారు.పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని 40 గ్రామ పంచాయతీలకు జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో ట్రాక్టర్లు అందించడం జరిగిందని గుర్తు చేశారు.పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామపంచాయతీలు జాతీయస్థాయిలో తమ పంచాయతీ అవార్డులు అందుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు.గ్రామాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ యాదయ్య, ఎంపీటీసీలు రాజు, హరిప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.









జోగిపేటలో ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ జోగిపేట

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం జోగిపేట పట్టణంలో తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా అందోల్ నుండి జోగిపేట పట్టణం వరకు భారీ ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రారంభించారు. స్వయంగా ఆయన ట్రాక్టర్ నడిపి ర్యాలీని ముందుకు నడిపారు. ఉదయం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జాతీయ జెండాలు ఎగరేసి, సభలు, సమావేశాలు, సత్కారాలు చేసిన అనంతరం ప్రతి గ్రామం నుంచి దాక్టర్లను తీసుకువచ్చి ర్యాలీని చేపట్టారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

నవ తెలంగాణ రాయపోల్

తెలంగాణ ప్రభుత్వంలోనే గ్రామల రూపురేఖలు మారాయని, కెసీఆర్ నాయకత్వంలో అభివృద్ధికి చిరునామాగా రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండల వ్యాప్తంగా పల్లె ప్రగతి దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం దుర్గాప్రసాద్ పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ఉపసర్పంచ్ సత్తమ్మ అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, వివోఏలు, వార్డు సభ్యులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హార్టెక్స్ రబ్బరు యాజమాన్యం మొండివైఖరి విడనాడాలి

- కార్మికులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి
- రిలే నిరాహార దీక్షను ప్రారంభించిన సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య



నవతెలంగాణ ఐడీఏ బొల్లారం

'హార్టెక్స్ రబ్బరు యాజమాన్యం మొండివైఖరి విడనాడాలి. కార్మికులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి' అని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కె.రాజయ్య అన్నారు. బొల్లారంలోని హార్టెక్స్ కార్మికుల రిలే నిరాహార దీక్షను గురువారం సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే రాజయ్య ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిశ్రమ యజమాన్యం వెంటనే మొండి వైఖరి విడనాడాలని హెచ్చరించారు. కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులను చట్ట విరుద్ధంగా చేసిన అక్రమ సస్పెన్షన్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లాకౌట్ సంబంధించిన ఇరవై ఒక్క రోజుల పేమెంట్ వెంటనే చెల్లించాలన్నారు. వేతన ఒప్పందం చర్చలకు ముందుకు రావాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ యజమాన్యం జెసిఎల్ దగ్గరికి చర్చలకు రావాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వారాల వెంకటయ్య, యూనియన్ జనరల్ సెక్రెటరీ లఖన్ కుమార్, జితేందర్ యాదవ్, ఉమాకాంత్, ఉద్యానంద్, సునీల్ సింగ్, సురేందర్, కిరణ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

నవతెలంగాణ -పటాన్ చెరు



ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్నారని, ఆయన అడుగుజాడల్లోని నడుస్తూ చిట్కుల్ గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చిట్కుల్ గ్రామంలో గురువారం పల్లె ప్రగతి దినోత్సవం ఘనంగా నిర్వహించారు, డప్పుల కళాకారుల నృత్యాలు,బోనాలు ఎత్తుకుని గ్రామం అంతా తిరుగుతూ ప్రదర్శన ఇచ్చారు, అనంతరం గ్రామపంచాయతీలో జెండా ఎగరవేసి చిట్కుల్ గ్రామంలో చేసిన అభివృద్ధిపై పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రామరావు, నీలం మధు ముదిరాజ్ లు ప్రగతి నివేదన చేశారు, అదేవిధంగా ఉత్తమ గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాతో సత్కరించి ప్రశంస పత్రాలు, శానిటేషన్ కిట్లు, అందజేశారు. అందరితో కలిసి సహపంక్తి భోజనాలు నిర్వహించారు. రాష్ట్రంలో కేసీఆర్ సంక్షేమ పథకాలు అభివృద్ధితో ఎలా ముందుకు దూసుకెళ్తున్నరో గ్రామంలో అదే మాదిరిగా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని తెలిపారు. మంత్రులు కేటీఆర్, హరీష్ రావు లు సూచించిన మాదిరిగా అభివృద్ధిని ముందుకు తీసుకెళుతున్నట్లు ఆయన చెప్పారు.గ్రామ ప్రజలు సహకారంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. నియోజవర్గ ప్రజలు వెన్నంటి ఉన్నంతకాలం ఏం చేయడానికైనా సిద్ధమని ఆయన తెలిపారు. ప్రజల మనిషిగా ఎప్పుడూ అందుబాటులో ఉండి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకోవడంలోనే ఆనందం నాకు ఉందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ రామారావు, డిపిఓ సురేష్ మోహన్ సతీష్, డి ఎల్ పి ఓ సతీష్ రెడ్డి, ఎంపీడీవో బాన్సిలాల్, ఎంపీ ఓ హరిశంకర్ గౌడు. ఏపీవో మల్లేశం, పంచాయతీ కార్యదర్శి కవిత, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు దుర్గయ్య, కృష్ణ,వెంకటేశ్, భుజంగం, మురళి, రాజ్ కుమార్,ఆంజనేయులు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ప్రశాంత్,మాజీ నీటి సంఘం అధ్యక్షులు సిహెచ్ వెంకటేష్,వి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో రాజీ లేదు: ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నవతెలంగాణ-కొల్చారం



ఎన్ని ఆటంకాలు ఎదురైనా అభివృద్ధి చేయడంలో రాజీ పడేది లేదని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి అన్నారు. గురువారం కొల్చారం మండలంలోని వసురాంతండా, నాయిని జలాల్‌పూర్, వెంకటాపూర్, పోతంశెట్టిపల్లి, అప్పాజీపల్లి, కిష్టాపూర్, తుక్కాపూర్, సీతారాం తండా, రంగంపేట, వైమాందాపూర్ గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ ప్రతిమా సింగ్ తో కలిసి నూతనంగా మంజూరైన గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. వెంటాపూర్ గ్రామంలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన బీసీ కమ్యూనిటీ భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అదేవిధంగా ఇటీవల రాంపూర్ గ్రామ శివారులోని కంకర క్రషర్ బ్లాస్టింగ్ల తో పగుళ్లు ఏర్పడిన నివాస గృహాలను పరిశీలించారు. పగుళ్లతో నష్టపోతున్న బాధితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేస్తానని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. అనంతరం వై మాందాపూర్ గ్రామంలో సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పేదల పక్షపాతి సీఎం కేసీఆర్ సారధ్యంలో ఒక్కో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20లక్షల చొప్పున మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వై మాందాపూర్ గ్రామస్తులు వ్యవసాయ పొలాలకు వెళ్ళే రోడ్డు సుమారు 3కిలోమీటర్ల మేర అధ్వానంగా తయారైందని దానిని మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రైతుల పట్ల తమకు ఆత్మవిశ్వాసం ఉందని త్వరలోనే రోడ్డు మరమ్మతులు చేపట్టేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీపీ మంజుల కాశీనాథ్, జడ్పీటీసీ మేఘమాల సంతోష్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల యూత్ అధ్యక్షుడు సంతోష్ రావు, గౌరీశంకర్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకట్ గౌడ్, ఆత్మకమిటి డైరెక్టర్ తుక్కాపూర్ అంజనేయులు, సర్పంచ్ లు విష్ణువర్ధన్ రెడ్డి, మాదవి శ్రీశైలం, సుజాత రమేష్, చలం ఝాన్సీలక్ష్మీ యాదగిరి, మోతి పాండు, లక్ష్మయ్య, కిష్టయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బాసర త్రిబుల్ ఐటీ బిల్డింగ్ పైనుంచి దూకి గజ్వేల్ విద్యార్థి ఆత్మహత్య

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



బాసర త్రిబుల్ ఐటీ మూడో అంతస్తు పైనుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజామాబాద్ జిల్లా బాసర త్రిబుల్ ఐటీ లో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, బంధువుల కథనం ప్రకారం... గజ్వేల్ నియోజకవర్గం కుకునూరు పల్లి మండలం తిప్పారం గ్రామానికి చెందిన బూర రాజుగౌడ్ రేణుక దంపతులకు ముగ్గురు సంతానం. ఇందులో పెద్ద కుమార్తె (త్రిబుల్ ఐటీ బాసర) రెండవ కుమార్తె లోహిత(9వ తరగతి), కుమారుడు భరత్ (6వ తరగతి) ఉన్నారు. గత 20 సంవత్సరాల క్రితం తిప్పారం నుండి గజ్వేల్‌కు బతుకుజరువు కోసం రాజు గౌడ్ దంపతులు వలస వచ్చారు. రాజు గౌడ్, గజ్వేల్ బస్టాండ్ వద్ద మిర్చి బండి నడుపుకుంటూ, అద్దె ఇంటిలో జీవనం కొనసాగిస్తున్నాడు. కడుపేద కుటుంబం అవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో ముగ్గురు పిల్లల్ని చదివిస్తూ సంసారాన్ని సాకుతున్నాడు. ఇదే తరుణంలో మృతురాలు పెద్ద కుమార్తె లిఖిత గత సంవత్సరం గజ్వేల్ మోడల్ స్కూల్ లో 10 జీపీఎస్ సాధించింది. ఆమె ప్రతిభకు బాసర త్రిబుల్ ఐటీ లో సీటు వచ్చింది. తమ కూతురుని బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. కూతురిని బాసర త్రిబుల్ ఐటీకి పంపించారు. వారి ఆనందం మూడు నల్లాముచ్చటగా ముగిసిపోయింది. అక్కడ ఏమి జరిగిందో తెలియదుగానీ మూడవ అంతస్తు పైకి వెళ్లిన లిఖిత అర్ధరాత్రి రెండు గంటల సమయంలో కిందికి దూకి ఆత్మహత్య చేసుకున్నది. అక్కడి సిబ్బంది వెంటనే ప్రథమ చికిత్స అందించిన ఫలితం లేకపోయింది. అప్పటికే ఆమె మృతి చెందినట్లు గుర్తించారు. సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో లబోదిబోమంటూ హుటాహుటినా బాసర త్రిబుల్ ఐటీ కి బయలుదేరి వెళ్లారు. పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది.

బాసర ఐఐఐటీలో వరుస ఆత్మహత్యలకు బాధ్యులు ఎవరు?



బాసరలో చదువుతున్న గజ్వేల్ నియోజవర్గానికి చెందిన లిఖిత విద్యార్థిని మరణవార్త తెలుసుకున్న ఎస్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్ రచకొండ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిన్న దీపిక ఈరోజు లిఖిత.. ఇలా వరుస ఆత్మహత్యలతో ఐఐటీలో బాసర.. అసలు ఈ మరణాలకు కారణం ఏంటని, మానసిక ఒత్తిడి కారణమా..? లేక అధికారుల నిర్లక్ష్యమా..? ఉన్నత చదువులు చదవాలని గొప్ప లక్ష్యాలతో బాసరలో సీట్ తెచ్చుకొని వెళ్లిన విద్యార్థుల చావులతో తల్లిదండ్రులకు తీరని శోకం మిగిలిందన్నారు. వరుస మరణాలు జరుగుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం చెందిన విద్యార్థి చావుతోనైనా ఈ ప్రభుత్వం కళ్లు తెరవాలని, లికిత కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
శుక్రవారం 16 జూన్ 2023

వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-సదాశివపేట



సదాశివపేట వాస్తవ్యులు మఠం రాచన్న స్వామి(మన సమాజం ఫౌండేషన్ ఉపాధ్యక్షులు) జన్మదినాన్ని పురస్కరించుకొని సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు 500 నోట్ బుక్స్ పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో మన సమాజం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మడుపతి మహేష్ స్వామి, పాఠశాల ఉపాధ్యాయ బృందము మరియు విజయ్ కుమార్ స్వామి, శ్రీ కాంత్ పాల్గొన్నారు.

పంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-న్యాల్‌కల్



తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత పంచాయతీ భవనాల నిర్మాణానికి పెద్దపీట వేసిందని, రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తోందని రుక్మాపూర్ సర్పంచ్ ఎన్.స్వరూప నరసింహారెడ్డి అన్నారు. గురువారం రుక్మాపూర్ గ్రామంలో నూతన గ్రామపంచాయతీకి రూ.20 లక్షలతో నిధులతో భవనానికి టెంకాయలు కొట్టి భూమి పూజ చేసి మండల ఎంపీపీ అంజమ్మ , గ్రామ సర్పంచ్ ఎన్. స్వరూప నరసింహారెడ్డి నాయకులతో కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప నరసింహారెడ్డి, ఎంపీపీ అంజమ్మ, బీఆర్ఎస్ నాయకుడు ముంగి నరసింహారెడ్డి, పిఆర్ ఏఈ కృష్ణ, ఎంపీఓ సురేష్, పంచాయతీ కార్యదర్శి శోభ, స్పెషల్ ఆఫీసర్ షరీఫ్, వార్డ్ మెంబర్లు గ్రామస్తులు వీరన్న, శివరాజ్, అంజమ్మ, గైబన్న, సురేష్, చందర్, తదితరులున్నారు.

24, 25న తంజం ఏ ఇన్సాఫ్ రాష్ట్ర మూడవ మహాసభలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణములోని ఏసీ ఎన్ గార్డెన్ కళ్యాణ మండపంలో జూన్ 24 , 25 న నిర్వహించే తంజం ఏ ఇన్సాఫ్ మూడవ మహాసభలను దిగ్విజయం చేయాలని తంజం ఏ ఇన్సాఫ్ జాతీయ ఎక్స్ క్యూటూ మెంబర్ సయ్యద్ జలాలొద్దిన్ విజ్ఞప్తి చేశారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై, మోడీ సర్కారు అరాచకాలను ఎండకడుతూ దేశంలో కులమతాలను రెచ్చగొడుతూ మైనార్టీలపై దాడులకు పాల్పడుతోందన్నారు. మైనార్టీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీలను పూర్తిగా విస్మరించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వెతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడతామన్నారు. తంజం ఏ ఇన్సాఫ్ రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ, ఆల్ ఇండియా తంజం ఏ ఇన్సాఫ్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యదర్శి ఏ ఏ ఖాన్ సాబ్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కునంనేని సాంబ శివరావు, బీఆర్ ఎస్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, సయ్యద్ మొయిద్దీన్ సాబ్, ఎండి ప్యాయజ్ సాబ్, మునీర్ పటేల్, సయ్యద్ జెలలొద్దీన్ హాజరతారని తెలిపారు. అనంతరం మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమములో సీపీఐ డివిజన్ కార్యదర్శి కె.నర్సిములు. అజారొద్దీన్, అశ్వక్ ఉసేన్, శంకర్, జాంగీర్, మొగులయ్య, విశ్వనాత్, మొయినొద్దీన్, హైదర్, గౌస్, సంజీవ్ తదితరులు పాల్గున్నారు.

నిరుపేదలను ఆదుకోవడమే ధ్యేయం

- డాక్టర్ వైద్యనాథ్

నవతెలంగాణ-పుల్కల్



మారుమూల గ్రామాలలో నివసిస్తున్న నిరుపేదలను ఆదుకోవడం అదృష్టమని డాక్టర్ వైద్యనాథ్ అన్నారు. గురువారం పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని వెంకటకిష్టాపూర్ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు తమ సొంత ఖర్చులతో ప్రతి ఒక్కరికి స్కూల్ బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, విద్యా సామగ్రిని ఆయన ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో వెంకట కిష్టాపూర్ గ్రామ ప్రజలు పాఠశాల అధ్యాపకులు గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రతి ఊరిలో బెల్ట్ షాపులు

- ఆటోల్లో బెల్ట్ దుకాణాలకు మద్యం సరఫరా
- బెల్ట్ షాప్‌ల్లో మైనర్లకు అందుబాటులో మందు
- పాత రేట్‌కే విక్రయిస్తున్న వైన్స్ షాపులు
- కన్నెత్తి కూడా చూడని ఎక్సైజ్ శాఖ అధికారులు

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులను యథేచ్ఛగా నిర్వహిస్తున్నా ఆబ్కారీ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలో 30 గ్రామాలకుగాను మూడు వైన్స్ షాపులు ఉన్నాయి. ముఖ్యమైన సెంటర్లలో వైన్ షాపులు ఏర్పాటు చేశారు. మునిపల్లి చౌరస్తాలో ఏర్పాటు చేసిన దుకాణానికి 10 గ్రామాలు, బుదేరా చౌరస్తాలో ఏర్పాటు చేసిన దుకాణానికి 10 గ్రామాలు, తాటిపల్లిలో ఏర్పాటు చేసిన దుకాణానికి 10 గ్రామాలను కేటాయించారు. మూడు ప్రధానమైన కేంద్రాలలో లైసెన్స్ షాపులు ఉన్నాయి. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఈ బెల్ట్ షాపులను పోషిస్తున్నది ప్రధానమైన ఈ మూడు షాపుల యజమానులు. ఆటోలలో దొడ్డిదారిన గుట్టుచప్పుడు కాకుండా మూడో కంటికి తెలియకుండా మద్యం మాఫియా గ్రామాల్లోని బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు. అదనపు ధరలకు అడ్డగోలుగా అమ్మకాలు చేస్తున్నారు, కళ్లముందే మందు అందుబాటులో కనిపించేసరికి విపరీతంగా తాగి రోడ్లమీద పడుతున్నారు. నిబంధనలకు చోటే లేనట్టు ఇష్టానుసారంగా బెల్టుషాపుల ద్వారా అధిక ధరకు అమ్మకాలు జరుపుతుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. లైసెన్స్ ఉన్న షాపులకు నిబంధనల ప్రకారం టైం కేటాయించబడుతుంది. బెల్ట్ షాపులకు టైం లేదు. నిబంధనలు లేకపోవడంతో ఉదయం మొదలుకొని రాత్రి పడుకునే వరకు పనులు మానేసి మద్యం మత్తుకు అలవాటు పడి తాగిన మైకంలో ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితిలో యువత, మైనర్లు మునిగి తేలుతున్నారు. కొన్ని గ్రామాల్లో మందు తాగిన మత్తులో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో మద్యం ఎక్కువై ప్రాణాలు కోల్పోతున్నారు. తద్వారా ఆ కుటుంబం వారి పిల్లలు భార్య అనాథలుగా దిక్కులేని వారిగా మారుస్తున్నా బెల్ట్ షాపులపై ఎవ్వరూ చర్యలు తీసుకోవడంలేదు. దినపత్రికల్లో పలుమార్లు కథనాలు ప్రచురితమైనా అధికారులు చోద్యం చూడడం పట్ల ప్రజా సంఘాలు, సామాజిక సేవ సంఘాలు మండిపడుతున్నాయి. ఆటోల్లో మద్యం సరఫరా చేస్తున్న వారిని ప్రశ్నిస్తే... తాము కస్టమర్ల దగ్గరకే వెళ్లి ఉన్న ధరకే విక్రయిస్తున్నామని, ఎందుకు ఫొటోలు తీస్తున్నారని, పేపర్లో వస్తే తమకు మరింత ప్రచారమవుతందని చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




దళితుల భూమిని లాక్కుంటున్న రియల్టర్లు

- రక్షించాలని ఎమ్మెల్యేకు చిన్నమ్మ వినతి

నవతెలంగాణ-జహీరాబాద్



ఝరాసంగం మండలంలోని మాచునూరు గ్రామంలో గల సర్వే నంబర్ 37/1లో 2003 సంవత్సరంలో నాటి రెవెన్యూ అధికారి 27 ఎకరాల 20 గుంటల భూమిని గ్రామానికి చెందిన దళిత మహిళలు డిడిఎస్ ద్వారా సంఘంగా ఏర్పడితే అట్టి భూమిలో చెట్లు నాటుకునేందుకు అనుమతులు ఇచ్చారు. ప్రతి మహిళకు ఒక ఎకరం చొప్పున ఫ్రీ లైసెన్స్ పట్టాను అందించారు. ఆ భూమిలో చెట్లతో పాటు పంట పొలాలను మహిళలు సాగు చేసుకున్నారు. నాడు 600 చెట్లను నాటిన మహిళలు వాటిని విక్రయించి, వస్తున్న డబ్బుతో కుటుంబ పోషణ చేసుకోవడంతో పాటు తిరిగి చెట్లను పెంచడం హరితహారాన్ని అభివృద్ధి చేయడమే వారి లక్ష్యం. ఆ భూమిని ప్రస్తుతం పలువురు రియల్ వ్యాపారులు తమ భూమని చెట్లను సైతం నరికి వేస్తున్నారని, తమ భూములను లాక్కుంటున్నారని చెట్లను నాటిన మహిళలు బోరున విలపిస్తున్నారు. జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు చిన్నమ్మ మాణిక్యమ్మకు కూడా అందులో ఒక ఎకరం భూమి ఉంది. ఇటీవలే వైద్య ఆరోగ్య ఉత్సవాల్లో పస్తాపూర్‌లోని ఎస్‌వీ కన్వెన్షన్‌లో ఎమ్మెల్యే మాణిక్యరావు పాల్గొని బయటికి వస్తున్న తరుణంలో సంఘం మహిళలతో కలిసి ఎమ్మెల్యే చిన్నమ్మ మాణిక్యమ్మ పట్టా కాగితాలను తీసుకువచ్చి కొడుకా మా చెట్లు మా భూమిని ఎవరో తీసుకొన్నారు. రక్షించు నాయనా అంటూ అందరి ముందు వేడుకున్నారు. సాదా సీదాగా ఎమ్మెల్యే మా ణిక్యరావు దరఖాస్తులు స్వీకరించి పక్కనే ఉన్న ఆర్డీవో వెంకరెడ్డికి సమస్యను వివరించారు. అనంతరం అక్కడి నుండి వెళుతున్న సమయంలో ఆ మానెమ్మ మా చిన్నమ్మ సార్ అని అక్కడున్న అధికారులకు అందరికీ తెలపడంతో వారందరూ నివ్వెర పోయారు. ఇప్పటికైనా అధికారులు ఈ సమస్యను పరిష్కరించి దళిత మహిళలకు న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.



గీతమ్ బీ.ఆప్టోమెట్రీ, బీఎస్సీ,ఎమ్మెస్సీ అడ్మిషన్లు

నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ సైన్స్ లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను బీ. ఆప్టోమెట్రీ, బీఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులలో ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్నట్టు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.ఎల్.వీ.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో నిర్వహిస్తున్న బీ.ఆప్టోమెట్రీ కోర్సుటీటీసీఎస్ సౌజన్యంతో నిర్వహిస్తున్న బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ అండ్ కాగ్నిటివ్ సిస్టమ్స్ కెమిస్ట్రీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, స్టాటస్టిక్స్‌టీ తో పాటు బీఎస్సీ ఎమ్మెస్సీ కెమిస్ట్రీ (అనెలిటికల్ / ఆర్గానిక్), ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, డేటా సైన్స్ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తెలియజేశారు. కనీస అర్హతా పరీక్ష (10o2)ను 60 శాతం మార్కుల సగటుతో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు గీతం ప్రవేశ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయిస్తామన్నారు.ఇతర వివరాల కోసం 08455-221 395 / 342 లను సంప్రదించాలని లేదా hydgss.gitam.eduను సందర్శించాలని సూచించారు.

దరఖాస్తు గడువును పెంచాలి

- అర్హత గల వృత్తిదారులందరికీ ఆర్థిక సహకారం అందించాలి
- చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ గౌడ్ డిమాండ్

నవతెలంగాణ-మునిపల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుల వృత్తుల వారికి రూ.లక్ష ఆర్థిక అందించే పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 20 తేదీ వరకు మాత్రమే ప్రభుత్వం గడువుపెట్టిందని, దరఖాస్తు గడువును పెంచాలని, అర్హత గల వృత్తిదారులందరికీ ఆర్థిక సహకారం అందించాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. 'ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలు రావడానికి రెవెన్యూ కార్యాలయాల్లో చాలా సమయం పడుతోంది. మండలంలో అధికారులు శతాబ్ది ఉత్సవాల పేర కార్యాలయంలో ఉండటం లేదు. గత రెండు మూడు రోజుల నుండి ఆన్లైన్ సర్వీసులు సరిగా పనిచేయడం లేదు. దీనితో లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మ్యానువల్గా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి. దరఖాస్తు చేసుకునే తేదీని ఈ నెల 30వ తేదీ వరకు పెంచాలి' అని డిమాండ్ చేశారు.

17న బీజేపీ మహా జన సంపర్క్ అభియాన్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈ నెల 17న బిజెపి మహా జనసంపర్క్ అభియాన్ జయప్రదం చేయాలని సంగారెడ్డి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు కోరారు. ఈనెల 17న సంగారెడ్డి పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఉదయం 11 గంటలకు సంగారెడ్డి నియోజకవర్గ మండల పట్టణ వివిధ మోర్చా సమ్మేళనం ఉంటుందని, మోర్చాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మందుల నాగరాజు, బిజెపి నాయకులు కసిని వాసు, వెంకట నరసింహారెడ్డి, దోమల విజయకుమార్, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి, బిక్షపతి, సూర్య నాయక్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులను సత్కరించిన రాజేశ్వరరావు దేశ్ పాండే



నవతెలంగాణ-సంగారెడ్డి

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన ఆడేలి రవీందర్, గోదావరి అంజిరెడ్డి, ఎడ్ల రమేష్‌లను బిజెపి సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ రాజేశ్వరరావు దేశ్పాండే శాలువాతో కప్పి వారికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నియమితులైన వారందరికీ వారి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణలో బిజెపి అధికారం రావడం ఖాయమని ఆయన అన్నారు.్యార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు సంగారెడ్డి కౌన్సిలర్ మందుల నాగరాజు, వెంకట నరసింహారెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులురాని సర్వసభ్య సమావేశాలు ఎందుకు?

- మండల సభలో సభ్యుల ఆగ్రహం

నవతెలంగాణ-జిన్నారం

మండల సర్వసభ్య సమావేశాలకు వివిధ శాఖలవారీగా తరచూ అధికారులు గైర్హాజరవుతుండటంతో మండల సభ సమావేశాలు నిర్వహించడం ఎందుకని జిన్నారం మండల సభ అధికారుల తీరుపై మండిపడింది. మండల కేంద్రమైన జిన్నారంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ అధ్యక్షతన, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ ముఖ్యఅతిథిగా గురువారం జిన్నారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ ప్రారంభంలో వివిధ అంశాలు చర్చకు రాగానే వరుసగా సమస్యల పరిష్కారానికి ఓవైపు ప్రజా ప్రతినిధులు కృషి చేస్తుంటే అధికారులు సభకు హాజరు కాకుండా నిర్లక్ష్య ధోరణి పాటించడం ఏమిటంటూ సమావేశానికి హాజరైన పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ఎక్సైజ్ విభాగం అధికారులు, పొల్యూషన్, ఇరిగేషన్, తదితర విభాగాల అధికారుల బృందాలకు సమస్యల పరిష్కారం పై పట్టింపు లేదా అంటూ పలువురు ప్రజా ప్రతినిధులు ప్రశ్నించారు. సభా ప్రారంభం నేపథ్యంలో జిన్నారం ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్, సోలక్పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షులు గంగు రమేష్ తో పాటుగా పలువురు సర్పంచులు ఎంపీటీసీలు తమ తమ ప్రాంతాల సమస్యలను సభా దృష్టికి తీసుకువచ్చారు. ఒక దశలో సభలో ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఫారెస్ట్, ఎక్సైజ్, పొల్యూషన్, ఇరిగేషన్, తదితర విభాగాలకు సంబంధించిన అధికారులు సమస్యలపై వెంటవెంటనే స్పందించడం లేకపోవడం ఓకెత్తు కాదా అసలు కొందరు అధికారులు సదకే గైర్హాజరు కావడం ఏమిటని జిన్నారం ఎంపీటీసీ వెంకటేశం గౌడ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులకు సభకు హాజరు కాని విషయమై మండల సభ తీవ్రంగా మండిపడడంతో జిన్నారం ఎంపీపీ, ఎంపీడీవో లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ రామచంద్రపురం విభాగం ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కుమార్ పాఠక్, ఇరిగేషన్ దిలీప్ కుమార్ లకు ఫోన్ చేసి పిలిపించడంతో సభకు హాజరయ్యారు. మండల సర్వసభ్య సమావేశాలు అంటే ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, ఫారెస్ట్ విభాగం అధికారులు, ఎక్సైజ్ విభాగం అధికారులకు అసలు పట్టే లేదా అంటూ సభలో ప్రజా ప్రతినిధులు చర్చించుకోవడం కనిపించింది. సభలో విద్యుత్తు, వ్యవసాయం వెటర్నరీ, విద్య, కాలుష్యం, నీటిపారుదల, ఇతరత్రా అంశాలపై సభ్యులు చర్చించగా అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు.

అభివృద్ధి కోసం ముందుకు సాగుదాం: సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్

జిన్నారం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పటాన్చెరు నియోజకవర్గం శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలో అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదాం అని సర్వసత సమావేశంలో మాట్లాడుతూ ఆయన స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో అధికారులు ఎప్పటికప్పుడు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై స్పందించి వెంట వెంటనే పనులు చేపట్టే కొన్ని శాఖల అధికార బృందాలను ఆయన ప్రశంసించారు.



అధికారులు సమస్యలపై దృష్టి పెట్టండి: ఎంపీపీ రవీందర్‌గౌడ్

ప్రజాహితం కోసం అధికారులు ప్రజా ప్రజా ప్రతినిధులు అందరం కలిసి సమిష్టిగా సమస్యల పరిష్కారానికై కృషి చేద్దామని ఎంపీపీ రవీందర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఎంఆర్ఓ దశరథ్ సింగ్ రాథోడ్, ఎంపీ ఓ సంతోష్, సర్పంచులు పులిగుల్ల ప్రకాశం చారి, శెట్టి శివరాజ్, జనార్ధన్, ఖదీర్ ,ఆంజనేయులు, రేఖ, ఎంపీటీసీలు జానా బాయ్, స్వాతి ప్రభాకర్ రెడ్డి, బత్తుల సంతోషి మహేష్, మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన ఎంపీటీసీలు సర్పంచులు ,వ్యవసాయ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ విశ్వతేజ, జిన్నారం పిహెచ్సి డాక్టర్ కోమల్, విద్యుత్తు ఇతర విభాగాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు

ఘనంగా పల్లెప్రగతి సంబురాలు

నవతెలంగాణ-మునిపల్లి: తెలంగాణ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని అన్ని గ్రామాలలో అంగరంగ వైభవంగా పల్లె ప్రగతి సంబరాలు నిర్వహించారు. మండలంలోని కంకోల్, మేళాసంఘం బోడిషట్ పల్లి, మొద్దుంపల్లి, గ్రామ పంచాయతీలో కార్యాలయం వద్ద సర్పంచ్లు విశ్వనాథం, శ్రీనివాస్, వనిత పాండు, అశోక్, పంచాయతీ కార్యదర్శిలు సంతోష, వాణి, మండల అంగన్వాడీ కార్యకర్తలు , ఆశా వర్కర్లు, మమేకమై పంచాయతీ కార్యాలయం ముందుజాతీయ జెండా ఆవిష్కరించారు, అనంతరం గ్రామ ప్రజలు అందరూ పాల్గొని ఊరేగింపుగా సభ స్థలానికి (రచ్చబండ)కు వెళ్లి అక్కడ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేళాసంఘంలో ఆయా గ్రామాలను ప్రజలను ఉద్దేశించి మండల విద్యాధికారి దశరథ్ మాట్లాడుతూ గతంలో గ్రామలలో మంచినీళ్ల కొరత ఉండేది అని, ఇప్పుడు బావుల వద్దకు వెళ్లే పరిస్థితి లేదని, త్రాగునీళ్లు ఇంటి వద్దకే నల్లా ద్వారా వస్తున్నాయని, ప్రభుత్వం ఉచిత రేషన్ బియ్యం సరఫరా చేస్తుందని, మురికి కాలువలు నిర్మించి దోమల నివారణకు గ్రామ శుభ్రతకు కృషి చేస్తున్నదని , పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే విధంగా ప్రతి గ్రామంలో పల్లె ప్రగతి ఉద్యానవనం లు ఏర్పాటు చేసిందని, ఏ రాష్ట్రంలో లేని విధంగా మన ప్రభుత్వం కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు అలాగే కంటి అద్దాలు ఇస్తుందని, ప్రథమ చికిత్స నిమిత్తం ఆశ వర్కర్లను ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసిందని, గ్రామాలలో పింఛన్లు ఇస్తూ వృద్ధులకు వితంతులకు ధైర్యంగా బ్రతికే విధంగా అండగా ఉంటుందని, ఈ విధంగా గ్రామాల్లో అనేక అభివృద్ధి చేస్తూ పల్లెలు ప్రగతిలో వచ్చాయి కనుక ఈరోజు పల్లె ప్రగతి కార్యక్రమం ప్రతి గ్రామంలో జరుపుకుంటున్నామని, ప్రతి ఒక్కరూ ఇది పండగల జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ-వట్ పల్లి: మండలంలో 21 గ్రామపంచాయతీలలో దశబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ప్రతి గ్రామపంచాయతీ వద్ద బతుకమ్మ సంబరాలను నిర్వహించడంతోపాటు పంచాయతీ కార్మికులకు శాలువులతో సన్మానించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీఓ. ఎంపీవో. ఇంచార్జి తహసీల్దార్ ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జహీరాబాద్: అందరి సహకారంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యం గ్రామ అధికారి ప్రదీప్ కుమార్ అన్నారు. గురువారం దశబ్ది ఉత్సవాల్లో భాగంగా రాయిపల్లి డి లో పల్లె ప్రగతి సంబరాలి నిర్వహించారు . గత నాలుగు సంవత్సరాల్లో చేసిన అభివృది నివేదికను ప్రజల ముందుంచరు సఫాయి కార్మికులకు శానిటేషన్ కిట్స్ పంపిణీ చేసి వారినీ శాలువా, పూల మాల తో ఘనంగా సన్మానించారు. ప్రశంసాపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ గ్రామ సర్పంచ్ సుక్కమ్మ ఉప సర్పంచ్ అమృతమ్మ వార్డు సభ్యులు నాయకులు విజయ్ కుమార్, ఏసు రత్నం, అనంత్ రామ్, విట్టల్ రెడ్డి శ్రీశైలం మహిళ సంగాల బ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సదాశివపేట: దాశబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలోని నాగులపల్లి గ్రామంలో గురువారం పల్లె ప్రగతి కార్యక్రమం నిర్వహించారు. రూ.20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులకు రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. పంచాయతీ పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటైన తర్వాత దేశంలోనే అన్ని రంగాల్లో ఘనత సాధించిందన్నారు. నాగులపల్లి గ్రామానికి మురికి కాల్వలు, సీసీరోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. త్వరలో హైవే రోడ్డు నుంచి గ్రామం వరకు రోడ్డు వేయిస్తామన్నారు. గ్రామపంచాయతీ తరపున సర్పంచి ఉపసర్పంచ్ చింత ప్రభాకర్‌ను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగేష్, ఉప సర్పంచ్ నర్సింలు, ఎంపీటీసీ రవి, ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య, ఎంపీడీవో పూజ, వెంకటేశ్వర్లు, డి.ఈ దీపక్ రైతుబంధు అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శి లు పెద్ద గొల్ల ఆంజనేయులు, అరిఫొద్దీన్, ఎంపిటిసి సునీత సుధాకర్, ఎంపీవో నారాయణ మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాములు, మాజీ సర్పంచ్లు బాలయ్య, అంజయ్య, నర్సింలు, స్వామి, మాజీ ఎంపిటిసి శివకుమార్ కుమార్ గౌడ్, చోటు మియా, ప్రవీణ్ గౌడ్, బసంతి, రవి, పాండురంగరాజు, చోటుమియా, గ్రామ పెద్దలు వార్డ్ మెంబర్లు నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామంలోని గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని సర్పంచ్ పట్నం నిర్మల దేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం తో పాటు మాజీ సర్పంచ్ సాయమ్మ, ఎంపీటీసీలు,వార్డ్ మెంబర్లు, సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు

నవతెలంగాణ-న్యాల్‌కల్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని మెటల్ కుంట, హుసేలి, రేజింతల్, మిర్జాపూర్ (బి) అత్నూర్ గ్రామాల్లో గురువారం పల్లె ప్రగతి దినోత్సవం నిర్వహించారు. అన్ని గ్రామ పంచాయతీలో జెండాలను ఎగురవేశారు. మిర్జాపూర్ (బి) గ్రామంలో 10 జీపిఏ ఉత్తీర్ణత సాధించిన జడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు శాలువాతో సన్మానించారు. ఎంపిడిఓ వెంకట్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ రాఘవరావు, గిర్దావర్ దుర్గయ్య, గ్రామాల సర్పంచులు నాయకులు సుధారాణి వెంకట్ రెడ్డి, పీటర్ రాజు , కుతుబుద్దిన్, జగనాథ్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్లు నాగభూషణం, లావణ్య, రాంప్రసాద్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-పుల్కల్: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాల ఆవరణలో గ్రామ సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేశారు అనంతరం పంచాయతీ కార్మికులకు ఘన సన్మానం చేసి వాళ్లకు ప్రశంస పత్రాలను అందజేశారు. పుల్కల్ మండలం ముద్దాయి పేట గ్రామంలో జరిగిన ఉత్సవాలలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాచర్ల విజయకుమార్ హాజరై మాట్లాడుతూ గ్రామాల అభివృద్దె ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చించి గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలన్న ఆశయాలను ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాలలో నెలకొన్న సమస్యలను ముఖ్యంగా మరుగుదొడ్లు మురికి కాలువలు సిసి రోడ్లు మంచి నీటి సౌకర్యం విద్యుత్ దీపాలు తదితర సమస్యలను పరిష్కరించే దిశగా వాటికి కావలసిన నిధులను మంజూరు చేసి అన్ని గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత తమ ప్రభుత్వాని కె దక్కిందన్నారు గత 70 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాలు కేవలం 9 సంవత్సరాల కాలంలో నేడు ప్రతి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకొని ఆదర్శంగా నిలిచాయన్నారు ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు పల్లె ప్రకృతి వనాలు డంపింగ్ యార్డులు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అన్నారు రాబోయే రోజుల్లో పట్టణాలకు దీటుగా పల్లెలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయన్నారు అంతే కాకుండా నిరుపేదలకు పక్క గృహాలు నిర్మిం చు కొనేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు రాబోయే ఎన్నికల్లో తమ బి ఆర్ ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు అనంతరం పంచాయతీ కార్మికులకు శాలువా పూలమాలతో సన్మానం చేసి వారికి నిత్యవసరాలసరుకులను ఉచితంగా అందజేశారు ఈ కార్యక్రమంలో ముద్దాయి పేట గ్రామ సర్పంచ్ మాచర్ల పద్మ లక్ష్మీనారాయణ గ్రామ కార్యదర్శి బిందు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.















శర వేగంగా అమీన్‌పూర్ అభివృద్ధి

నవతెలంగాణ-అమీన్ పూర్



అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము నుండి అమీన్ పూర్ మున్సిపల్ కార్యాలయం వరకు చేపట్టనున్న 150 అడుగుల రహదారి విస్తరణ లో భాగంగా విద్యుత్ పనుల కోసం హెచ్ఎండిఏ ఇటీవల 4 కోట్ల 77 లక్షల 93 వేల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. రోడ్డు విస్తరణలో భాగంగా 33 కెవి, 11 కెవి లైన్ల విద్యుత్ స్తంభాలను షిఫ్టింగ్ చేయాల్సి వస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించి అయ్యే ఖర్చును హెచ్ఎండిఏ అధికారులు సంబంధిత విద్యుత్ విభాగానికి చెల్లించేందుకు ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. నిధుల మంజూరుకు సంపూర్ణ సహకారం అందించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు. రహదారి విస్తరణ పనులు సైతం త్వరితగతిన చేపట్టేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఇప్పటికే నవ్య రోడ్డు నుండి మున్సిపల్ కార్యా లయం వరకు చేపట్టిన బీటీ రోడ్డు విస్తరణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. త్వరలోనే రోడ్డును ప్రారంభించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో ప్రధాన లింకు రోడ్ల పనులు శరవేగంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన మహిళా ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-గజ్వేల్



గురువారం రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌ను గజ్వేల్ మహిళా ప్రజా ప్రతినిధులు కలిసి అభినందనలు తెలిపారు. సిద్దిపేటలో ఐటీ టవర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రి కేటీఆర్‌ను గజ్వేల్ ఎంపీపీ దాసరి అమరావతి శ్యాం మనోహర్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు బాలమణి శ్రీనివాస్ రెడ్డి, కొండపాక సర్పంచ్ చిట్టి మాధురి. అదేవిధంగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జాకిర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ పలువురు కౌన్సిల్ సభ్యులు పార్టీ కార్యకర్తలు తదితరులు కలిసి అభినందనలు తెలిపారు.



ఉత్తమ గ్రామపంచాయతీ సర్పంచులకు అవార్డులు



నవతెలంగాణ-మెదక్ రూరల్

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం ఉత్తమ గ్రామపంచాయతీ సర్పంచులకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమానికి మెదక్ కలెక్టరేట్ నుంచి బయలుదేరుతున్న బస్సును జిల్లా కలెక్టర్ రాజర్షి షా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవార్డు గ్రహీతలైన జిల్లాలో ఎంపిక కాబడిన 27 ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచులు, ఇద్దరు ఉత్తమ మల్టీపర్పస్ వర్కర్ లతో పాటు జిల్లా పరిషద్ సీఈఓ వెంకట శైలేష్, డిఆర్ డిఓ శ్రీనివాస్, డిపిఓ సాయిబాబ అవార్డులు అందుకొనుటకు వెళ్లుచున్నారని అన్నారు.

న్యూ యార్క్ నుంచి తిరిగి వచ్చిన కత్తి కార్తీక గౌడ్‌కు ఘన స్వాగతం



నవతెలంగాణ-నార్సింగి : అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని న్యూయార్క్‌లో జరిగిన ఎన్.ఆర్.ఐ ల ఇంట్రాక్షన్ విత్ రాహుల్ గాంధీ" కార్యక్రమంలో పాల్గొని గురువారం దుబ్బాకకు చేరుకున్న దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్‌కు నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో పాటు నార్సింగి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొత్త దేవి రెడ్డి, టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాల్ శ్రీనివాసరావు, బొమ్మర శ్రీధర్, జలంధర్ రెడ్డి, అశోక్ రెడ్డి, నార్సింగి పట్టణ అధ్యక్షుడు కుమ్మరి రవీందర్, మైనారిటీ అధ్యక్షుడు ఖుర్షిద్ ఖాన్, హరి కిషన్, వెంకట్ గౌడ్, దేవరాజ్, ఐరేని సాయితేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



ప్రవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులు అరికట్టాలి
వైయస్సార్ టీపీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.నరేష్

నవ తెలంగాణ-టేక్మాల్

విద్యాసంస్థలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు అరికట్టాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వైయస్సార్ టీపీ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు టి. నరేష్ ప్రభుత్వాన్ని కోరారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రవేట. కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్న జిల్లా అధికారులకు ఎందుకు పట్టడం లేదని ప్రశ్నించారు అదేవిధంగా పేద విద్యార్థులకు విద్య హక్కుచట్టం ప్రకారం ప్రతి విద్యాసంస్థలో 25 శాతం ఉచిత విద్యను అందించాలనే ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఏ పాఠశాలలో కూడా అమలు చేయకపోవడం దారుణమన్నారు. విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రైవేట్ సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రైవేట్, విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో వైయస్సార్ తెలంగాణ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిసాప్తమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు అభిలాష్, ప్రశాంత్, కార్తీక్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ 'కృష్ణ' పైరవీ లీలలు

- పంచాయతీ కార్యదర్శులతో చక్రం తిప్పిస్తున్న ఎంపీఓ
- చిలిపిచేడ్ నుంచి బదిలి అయినా ఆయన మనసంత ఇక్కడే
- మూకుమ్మడి సంతకాలతో ఎమ్మెల్యే వద్దకు కార్యదర్శులను పంపిన ఎంపీఓ
- పనిచేయని ఎంపిఓ ఇక్కడేందుకని ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే


నవ తెలంగాణ-చిలిపిచెడ్

ప్రభుత్వ అధికారి అంటే ఎక్కడికి బదిలీ చేసినాగాని అక్కడికి వెళ్లి తన ఉద్యోగ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తూ పేదప్రజలకు సేవలందిస్తుంటారు. కానీ ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తూ తన 'కృష్ణ'లీలలతో పంచాయతీ కార్యదర్శులను పావులుగా వాడుకుని వారితోనే చక్రం తిప్పిస్తున్న సంఘటన మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలంలో కొనసాగుతోంది. నూతనంగా ఏర్పడిన చిలిపిచెడ్ మండలంలో గత రెండు సంవత్సరాల నుంచి ఎంపీఓగా కృష్ణ మోహన్ సమయపాలన పాటించకుండా తన ఇష్టానుసారంగా విధులకు హాజరవుతుండేవారు. ఇదే అదునుగా భావించిన మండలంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు విధుల పట్ల ఆడిందే ఆట, పాడిందే పాటగా పంచాయతీ కార్యదర్శులు ఇష్టారాజ్యంగా విధులు నిర్వహించారు. కానీ సమయపాలన పాటించడం లేదని ప్రస్తుతం ఎంపీఓ కృష్ణమోహన్‌ను రేగోడు మండలానికి డిప్యూటేషన్‌పై జిల్లా ఉన్నతాధికారులు బదిలీ చేయడంతో చిలిపిచేడ్ మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు బేంబేలెత్తిపోతున్నారు. ఇన్ని రోజులు తూ.. తూ మంత్రాంగా విధులు నిర్వహించిన జీపీ కార్యదర్శులకు ఏమి చేయాలో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటిదాకా పని చేయని మాకు ఎక్కడ పని భారం కలుగుతుందోనని భావించిన కార్యదర్శులు ఎంపీఓ కృష్ణమోహన్ చిలిపిచేడు మండలంలోనే విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని మూకుమ్మడిగా సంతకాల సేకరణ చేసి ఎమ్మెల్యే మదన్ రెడ్డి వద్దకు బుధవారం ఎమ్మెల్యే చిలిపిచేడ్ మండలంలో పర్యటనలో ఉండగా అక్కడికి వెళ్లిన పంచాయతీ కార్యదర్శులకు చేదు అనుభవం ఎదురైంది. ఎమ్మెల్యేను కలిసిన కార్యదర్శులు ఎంపీఓ కృష్ణమోహన్ ఇక్కడే ఉండాలంటూ మెమోరండం అందజేయగా అందుకు



ఎమ్మెల్యే మదన్ రెడ్డి దానిని తిరస్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ పనిచేయని అధికారులెవరైనా సరే మండలంలో వద్దంటూ హితవు పలికారు. ఇదంతా చూస్తుంటే పంచాయతీ కార్యదర్శుల వెనకుండి నడిపిస్తున్నది ' కృష్ణ' లీలలేనని పలువురు బాహటంగా విమర్శిస్తున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎంపీఓ సమయపాలన పాటించని కృష్ణమోహన్ ఇక్కడి నుంచి డిప్యూటీషన్‌పై బదిలీపై వెళ్లిన ఆయన మనసంతా ఇక్కడే. అందుకు ఇవన్నీ చేయిస్తున్నారు. పని చేసే కార్యదర్శులకు ఏ అధికారి ఎంపీఓగా ఉంటే ఎం భయం. అంటే ఇన్నిరోజులు కార్యదర్శులకు ఎలాంటి పనిభారం లేకుండ ఇష్టానుసారంగా విధులు నిర్వహించారనడానికి ఇదొక్కటి చక్కటి ఉదాహరణగా చెప్పుకోక తప్పదు మరి. ఏదిఏమైన ఎంపీఓ 'కృష్ణ' లీలలు ఎంతవరకు ఫలిస్తాయో.. పంచాయతీ కార్యదర్శులు పనితీరులో జిల్లా ఉన్నతధికారులు ఎలా మార్పు తెస్తారో వేచి చూడాల్సిందే మరి.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన నాయకులు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నివాస పూరి గుడిసె దగ్ధమై నిలువ నీడ లేకుండా పోయిన బాధిత కుటుంబానికి పంచాయతీ పాలకవర్గ సభ్యులు అండగా నిలిచి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మనోహరాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన జల్లి పోచయ్య నివాస పూరి గుడిసె విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పెద్ద ఎత్తున మంటలు చెల్లరేగి గ్యాస్ సిలిండర్ పేలడంతో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం సంభవించింది. జల్లిపోచ్చయ్యకు సంబంధించిన రెండు లక్షల నగదు ఐదు తులాల బంగారు ఆభరణాలు భూముల పట్టా పాస్ పుస్తకాలు బియ్యం, కట్టుకునే బట్టలు సామాగ్రితో పాటు పూర్తిగా దగ్ధమై నిలువ నీడలేని పరిస్థితి ఏర్పడింది. కాగా జల్లి పోచయ్య కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ చింతల మమత రవి ముదిరాజ్‌తో పాటు పాలక వర్గ సభ్యులు స్థానిక కమ్యూనిటీ హాల్లో ఉంచారు. కాగా జల్లి పోచయ్య దీనస్థితిని చూసి గ్రామ ఉపసర్పంచ్ ఎన్ వెంకటేష్ యాదవ్ రూ.10,000లు, వార్డు సభ్యులు చింతల బాబు రూ 10 వేలతో పాటు 50 కిలోల బియ్యం, ఎన్ సాయిరాం రూ.21 వేలను బాధితుడికి అందజేశారు. అలాగే ప్రభుత్వం నుంచి సహాయం అందే విధంగా కృషి చేయనున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులతో పాటు ఉపసర్పంచ్ వెంకటేష్ యాదవ్ వార్డు సభ్యులు చింతల బాబు పాల్గొన్నారు

ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం









నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)


తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో చేపడుతున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం పల్లె ప్రగతి దినోత్సవాన్ని మనోహరాబాద్, తూప్రాన్ మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలకు, గ్రామపంచాయతీ కార్యాలయాలకు విద్యుత్ దీపాలతో అలంకరించి ముందు తెలంగాణలో చేపడుతున్న దశాబ్ది కార్యక్రమాల తోరణాలను సుందరంగా అలంకరించారు. దశాబ్ది ఉత్సవాలలో పల్లెప్రగతి కార్యక్రమం గ్రామాలలో పండగ వాతావరణంలో చేపట్టారు. కోనాయిపల్లి పీటి గ్రామంలో సర్పంచ్ ప్రభావతి, రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, మనోహరాబాద్‌లో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్‌రెడ్డి, పోతారంలో ఇంచార్జ్ సర్పంచ్ వీరేశ్, గ్రామ కమిటీ అధ్యక్షులు బడికోలు ప్రభాకర్‌రెడ్డి, కాళ్ళాకల్‌లో రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, ఎంపీటీసి నత్తి లావణ్య, ముప్పిరెడ్డిపల్లిలో సర్పంచ్ నరాల ప్రభావతి పెంటయ్య, పర్కిబండలో సర్పంచ్ పూల అర్జున్‌లతో పాటు మండలంలోని గ్రామపంచాయతీలలో సర్పంచ్‌లు అధికారుల ఆద్వర్యంలో పల్లె ప్రగతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ర్యాలీని నిర్వహించారు. అనంతరం సఫాయి కార్మికులను ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో నాడు నేడు కార్యక్రమంలో గతంలో గ్రామాల పరిస్థితి నేడు గ్రామల పరిస్థితిపై కార్యదర్శులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమాలలో గ్రామంలోని పార్టీ నాయకులు జిల్లా అధికారులు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ - నార్సింగి : నార్సింగి మండల కేంద్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గ్రామ సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా, ఎంపీఓ సతీష్, ఈఓ వెంకటేష్‌ల ఆధ్వర్యంలో తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ గుప్తా జాతీయ జెండాను ఎగురవేశారు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులకు, సఫాయి కార్మికులకు శాలువాతో సన్మానం చేసి సర్టిఫికేట్లు, నూతన యూనిఫాంలు అంద జేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి గ్రామ సర్పంచ్, ఎంపిఓ సతీష్, పంచాయతీ ఈఓ వెంకటేశ్‌లు ప్రసంగించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుంచి గ్రామంలో చాలా అభివృధి పనులు జరిగాయని, ప్రతి గ్రామ పంచాయితీకి ట్రాక్టర్ ఏర్పాటు చేశారని, పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం, డంప్ యార్డ్, త్రాగు నీరు, సీసీ రోడ్లు లాంటి అనేక అభివృధి పనులు జరిగాయన్నారు. నార్సింగి గ్రామ పంచాయితీకి "ఉత్తమ పరిపాలన అవార్డు" రావడం అందరికీ గర్వ కారణమని, హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును అందుకోనున్నందుకు చాలా సంతోషిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాలేరు యోగి, ఎంపీటీసీ ఆకుల సుజాత గౌడ్, వార్డు మెంబర్ నరేష్, మాజీ వైస్ ఎంపిపి మల్లేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి ఆకుల శ్రీనివాస్, పంచాయితీ సిబ్బంది రామస్వామి, లక్ష్మా రెడ్డి, శ్రీనివాస్, వేణు, ఐకేపీ సీసీ శంకర్, ఆంగన్వాడిలు, ఆశా వర్కర్లు, డ్వాక్రా మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సైతం పల్లె ప్రగతి దినోత్సవం నాయకులు, పంచాయితీ సిబ్బంది, ఆంగన్వాడి టీచర్ల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.జప్తి శివనూర్ గ్రామంలో సర్పంచ్ షేక్ షరీఫ్, నర్సంపల్లిలో గ్రామ సర్పంచ్ భారతమ్మ సత్యం, పెద్ద తాండాలో సర్పంచ్ చత్రియా నాయక్, శేరిపల్లిలో సర్పంచ్ చెప్యాల మల్లేశం, భీంరావ్ పల్లిలో సర్పంచ్ ఎల్లమ్మలు జాతీయ జెండా ఎగురవేసి, పంచాయితీ కార్మికులను సన్మానించి, ర్యాలీలు నిర్వహించి, పల్లె ప్రకృతి వనాలను సందర్శించి పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

నవతెలంగాణ వెల్దుర్తి : తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకల్లో భాగంగా గురువారం ఉమ్మడి మాసాయిపేట వెల్దుర్తి మండలాల్లోని అన్ని గ్రామపంచాయతీలు పల్లె ప్రగతి దినోత్సవం జాతీయ జెండా ఎగురవేసి కార్యక్రమాలు నిర్వహించారు. అన్ని గ్రామపంచాయతీలో గ్రామ పంచాయతీ కి సంబంధించిన ట్రాక్టర్లను అందంగా అలంకరించి ఊరేగించారు. వెల్దుర్తిలో సర్పంచి భాగ్యలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు మాసాయిపేట మండల కేంద్రంలో స్థానిక సర్పంచి మధుసూదన్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు మానేపల్లి లో సర్పంచ్ వెంకటలక్ష్మి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి తో కలిసి జాతీయ జెండా ఎగరవేశారు గ్రామపంచాయతీ కార్మికులకు డ్రస్సులు హెల్మెట్లను పంపిణీ చేశారు. ట్రాక్టర్లను అందంగా అలంకరించి ఊరేగించారు. పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ప్రజలకు వివరించారు. గ్రామాలు మండలాలు పరిశుభ్రంగా ఉండాలంటే సఫాయి కార్మికులే కీలక మన్నారు. వారికి ఎంతో రుణపడి ఉంటామని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అన్నారు వారికి ఎంత చేసిన రుణం తీర్చుకోలేమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు అంగన్వాడి టీచర్లు ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ అనూష ఆధ్వర్యంలో జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. గ్రామంలో ర్యాలీగా బయలుదేరి పల్లె ప్రకృతి వనం నర్సరీలను సందర్శించారు. అనంతరం గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులను సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో రాజేందర్, మండల వ్యవసాయ అధికారి సతీష్, ఎంపిటిసి లహరి రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ బాబు, వెటర్నరీ డాక్టర్ సుధాకర్, గ్రామ కార్యదర్శి నర్సింలు, హైస్కూల్ ఉపాధ్యాయులు మహేందర్, రవీందర్, రవి, చారి, ఆలీ, అంగన్వాడీ టీచర్లు రేణుక, మణెమ్మ, దుర్గేశ్వరి, అరుణ, సుగుణమ్మ, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనర్సింలు, కిష్టారెడ్డి, తిరుమల గౌడ్, గెరిగంటి, తమ్మలి రమేష్, కరోబార్ కొండల్ రెడ్డి, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు బండారి అనిత ,కొమ్మట బాలమణి ,వివో ఏలు, గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగింపు




నవతెలంగాణ-మెదక్ రూరల్

జిల్లాలో రబీ సీజనుకు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ముగిసిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా గురువారం తెలిపారు. 3,51,990 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేయగా 68,024 మంది రైతుల నుంచి 64 కోట్ల 37 లక్షల విలువగల 3. 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి ధాన్యమంతా మిల్లులకు తరలించామన్నారు. 28,757 మంది రైతులకు చెందిన 1. 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యానికి సంబంధించి 231 కోట్ల 43 లక్షలు వారి ఖాతాలో జమచేశామన్నారు. 86 శాతం టాబ్ ఎంట్రీ కూడా పూర్తయ్యిందని, త్వరలో మిగతా రైతులకు ఖాతాలో డబ్బులు జమచేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లతో పాటు మే నెలాఖరుకు సి.ఎం.ఆర్. రైస్ తరలించుటకు గడవు ఉన్నందున, అకాల వర్షాల వల్ల కాస్త ఇబ్బంది పడ్డా ప్రజాప్రతినిధులు, అధికారులు , పోలీసుల సహకారంతో 45 రోజులల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేశామన్నారు. మంత్రుల దిశా నిర్దేశం, మార్గదర్శకం మేరకు కొనుగోళ్ళ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం, అధికారులు, రెవెన్యూ పోలీసు తదితర అందరి సహకారంతో రైతుల నుంచి పూర్తిగా ధాన్యం కొనుగోళ్లు చేసి ఐకెపి, .మార్కెటింగ్ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన అన్ని కోనుగోలు కేంద్రాలు మూసి వేశామని కలెక్టర్ తెలిపారు.

యువతతోనే గ్రామాభివృద్ధి

కూచారం సర్పంచ్ జక్కిడి నరెందర్‌రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

యువతతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని వారికి ఎల్లప్పుడు తమ సహయ సహకారాలు ఉంటాయని సర్పంచ్ జక్కిడి నరెందర్‌రెడ్డి (బుల్లెట్ రాజు) పేర్కొన్నారు. గురువారం గడ ప్రత్యేక నిధులతో నిర్మించిన యువజన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కూచారం గ్రామంలో యువత గత 270 వారాలుగా గ్రామంలో స్వచ్ఛభారత్ చేపడుతూ ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నట్టు తెలిపారు.

తెలంగాణ ఏర్పడ్డాక మారిన పల్లెలు



నవతెలంగాణ-టేక్మాల్

పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా నేడు గ్రామాల స్వరూపాలే మారిపోయాయని, పచ్చదనం-పరిశుభ్రతతో పరిఢవిల్లుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రాష్ట్రోవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం టేక్మాల్ మండలం ఎల్లంపేట్ గ్రామ పంచాయతిలో ఏర్పాటు చేసిన పల్లె ప్రగతి దినోత్సవం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, మండల ప్రత్యేకాధికారి జెంలా నాయక్‌తో కలిసి పాల్గొన్నారు. ముందుగా స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి ర్యాలీగా బయలు దేరి పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని, పల్లె ప్రకృతి వనాలను సందర్శించారు. పాఠశాల విద్యార్థులతో ముచ్చటిస్తూ సర్పంచు, ఇతర ప్రజాప్రతినిధులు గ్రామంలో ఏఏ కార్యక్రమాలు చేశారో తెలుసా అని వాకబు చేశారు. పల్లెలు ప్రగతికి చిహ్నాలని, పచ్చదనం పరిశుభ్రత ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తలంపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి పల్లెప్రగతి కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి గ్రామ పంచాయతీకి టంచనుగా ప్రతి నెల ఆర్థిక సంఘం నిధులు అందజేస్తుండడంతో పాటు డంప్ యార్డులు, సేగ్రి గేషన్ షెడ్లు, వైకుంఠధామాలు, నర్సరీలు, పల్లె ప్రకృతి వన్నెలు, తెలంగాణాకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయిలు జెండా ఎగుర వేశారు. ఈ సంధర్భంగా తెలంగాణా రాక ముందు, తెలంగాణ వచ్చాక ఈ 9 ఏళ్ళల్లో గ్రామంలో వివిధ పథకాల ద్వారా సాధించిన ప్రగతి, అమలు జరుగుచున్న కార్యక్రమాలు, వచ్చిన నిధులు, లబ్ధిపొందిన వివరాల ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఇటీవల రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి అందోల్ నియోజక వారం మునిపల్లి చెల్మెడ లో సంగమేశ్వర ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశారని, తద్వారా చెరువులు నింపుకోవడం ద్వారా సాగు ఆయకట్టు పెరిగి ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని అన్నారు. 21 రోజుల పాటు పండుగలా నిర్వహిస్తున్న ఈ దశాబ్ది ఉత్సవాలు ఇప్పటి వరకు విజయవంతంగా నిర్వహింపబడ్డాయని, ఇకముందు నిర్వహించే కార్యక్రమాలలో ఇదే స్ఫూర్తి కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోరెన్స్ సాయిలు, మండల అభివృద్ధి అధికారి భారతి, ఆర్ సాయి శ్రీకాంత్ ,, డిటి మహేందర్, ప్రత్యేక అధికారి జెంల నాయక్,ఎంపిపి చింత స్వప్న, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


మెదక్‌లో జీపు జాతా పోస్టరు విడుదల



నవతెలంగాణ-మెదక్ టౌన్

అంగన్వాడి సమస్యలపై జరిగే జీపు జాతా 20వ తేదీన మెదక్ జిల్లాకు చేరుకుంటుందని, ఈ జాతను జిల్లాలో జయప్రదం చేయాలని అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లేశం, యూనియన్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ కోరారు. గురువారం మెదక్ కేవల్ కిషన్ భవనంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అన్నపూర్ణ అధ్యక్షతన జరిగిన అంగన్వాడి జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని, అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26,000/ వేలు ఇవ్వాలని, గ్రాడ్యువిటీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జూన్ 16న అదిలాబాద్ జిల్లా జీపు జాతా ప్రారంభమై కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల మీదుగా జూన్ 20వ తేదీన మెదక్ జిల్లాకు చేరుకుంటుందని వారు అన్నారు. ఐసీడీఎస్ ఏర్పడి 47 సంవత్సారాలు గడుస్తున్నా నేటికి శాఖగా గుర్తించలేదన్నారు. ఐసీడీఎస్‌కు సరిపడా బడ్జెట్ పెంచకుండా పోషకాహార లోపం ఏ విధంగా తగ్గుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో భారత దేశం ఆకలి సుచిలో 107వ స్థానంలో ఉందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను అమలు చేయకుండా గౌరవ వేతనం పేరుతో అంగన్వాడి ఉద్యోగుల శ్రమను దోపిడీ చేస్తుందన్నదన్నారు. 45వ లేబర్ సిఫారసుల మేరకు అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం రూ.26,000/ ఇవ్వాలన్నారు. అంగన్వాడీలకు గ్రాడ్యువిటి అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి సంవత్సరం గడుస్తున్నా నేటికీ అమలు కాకపోవడం అన్యాయమన్నారు. అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ జాత జరుపుతున్నట్లు వారు తెలిపారు. 20వ తేదీన సాయంత్రం 3:30 నిమిషాలకు మెదక్ జిల్లాకు జాతా చేరుకుంటున్న సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల అంగన్వాడి ఉద్యోగులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బసవరాజు, అంగన్వాడి ఉద్యోగుల జిల్లా ముఖ్య నాయకత్వం పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనులను పరిశీలించి డీఈవో



ఉపాధ్యాయులతో సమావేశం

తెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో కుకునూరు ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల్లో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను జిల్లా విద్యాధికారి రాధా కిషన్ గురువారం పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. బడిబాట కార్యక్రమం కింద 7 వేల అడ్మిషన్లు టార్గెట్గా పెట్టుకోగా ఇప్పటికే 5000 అడ్మిషన్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. అన్ని పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు సరఫరా అయ్యాయని విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రెండున్నర లక్షల రాత పుస్తకాలు సరఫరా కావలసి ఉండగా ఇప్పటికే 30 వేల పుస్తకాలు సరఫరా అయ్యాయన్నారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు వర్క్ పుస్తకాలను ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు రాత పుస్తకాలను పంపిణీ చేస్తామన్నారు. బడిబాట కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలకు ఎక్కువ సంఖ్య ఉన్న పాఠశాలల నుండి ఉపాధ్యాయులను పంపిస్తామన్నారు. 30 లక్షల రూపాయల నుండి కోటి రూపాయల వరకు గల మన ఊరు మనబడి పనులను నామినేషన్ పద్ధతిన ఇవ్వడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. ప్రక్రియ కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సాంబయ్య కుకునూరు ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పల్లెలు




- పరిశుభ్రతలో గ్రామీణ ప్రాంతాలు
- జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దూరపు చూపుతోనే నేడు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలు సైతం ప్రగతి పథంలో దూసుకుపోతున్నట్టు జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం మండలంలోని జెడ్పీ దత్తత గ్రామం గౌతోజిగూడలో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన సందర్భంగా చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు ఈనాడు పరిశుభ్రతలో అభివృద్ధిలో దూసుకుపోవడానికి ముఖ్య కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనేనన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి సర్పంచ్‌లను ప్రగతిలో భాగస్వాములను చేయడంతోనే సాధ్యమైందన్నారు. అలాగే గ్రామాలు పరిశుభ్రంగా ఉండడానికి ముఖ్య పాత్ర పోషించే సఫాయి కార్మికులను గౌరవించు కోవాలని తెలిపారు. వారు నిరంతరం శ్రమించడం తోనే గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయన్నారు. వారికి శాలువాలతో సన్మానించి, నూతన యూనిఫాంలు, గ్లౌజులు, బూట్లు, హెల్మెట్లు, నిత్యవసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణుకుమార్, కార్యదర్శి నందిని, మల్లేష్, వార్డు సభ్యులు పెంటమ్మ, భవాని, శ్రీనివాస్, పద్మ, అంజనేయులు, నాయకులు నర్సింలు, సత్యనారాయణ, నర్సింలు, మహేష్, ఆనంద్, నర్సయ్యలతో పాటు అధిక సంఖ్యలో మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పేదలకు ఆపన్నహస్తం సీఎంఆర్ఎఫ్



నవతెలంగాణ-టెక్మాల్ : సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సీఎంఆర్ఎఫ్ రోగులకు ఆపదలో ఆపన్నహస్తంలా ఆదుకుంటుందని ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. గత ప్రభుత్వాలలో సీఎంఆర్ఎఫ్ పెద్దలకు, పైరవీకారులకు పార్టీ కార్యకర్తలకు,మాత్రమే అందుబాటులో ఉండేదన్నారు. టేక్మాల్ గ్రామానికి చెందిన మేరాజ్ కుమారుడు మహమ్మద్ ఇమ్రాన్‌కు సీఎంఆర్ఎఫ్ నుంచి వచ్చిన రూ.3 లక్షల చెక్కును ఎంపీ బీబీ పాటిల్ చేతుల మీదుగా లబ్దిదారుడికి అందించారు.

మట్టి అక్రమ రవాణాను నిలిపివేయాలి



- అఖిలపక్షం నాయకుల డిమాండ్.
- ఆర్డీవో కార్యాలయం ముందు బైఠాయింపు

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ నియోజకవర్గంలోని వివిధ చెరువుల నుంచి అక్రమంగా మట్టి తరలింపును నిలిపివేయాలని మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో గురువారం నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. మట్టిని తరలిస్తున్న టిప్పర్లు అతివేగంగా వెళ్లడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని దీంతో ప్రజల భయాందోళన చెందుతున్నారు. అఖిలపక్ష పార్టీల నాయకులు టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపి, టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి రమణరావు, సీపీఎం డివిజన్ కార్యదర్శి నాగరాజులు మండిపడ్డారు. మట్టి టిప్పర్ల డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల అతివేగంతో ఎంతోమంది ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయన్నారు. ఇందుకు నిదర్శనంగా బుధవారం మట్టి టిప్పర్ కారు ఢీకొన్న సంఘటనలో నర్సాపూర్ పట్టణానికి చెందిన బాదే ప్రకాష్ కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదానికి గురి కాగా ఈ ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందిందన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి కనుసన్నలలో ఈ మట్టి మాఫియా అక్రమ మట్టి రవాణా జరుగుతుందన్నారు. అక్రమ మట్టిని తరలిస్తున్న టిప్పర్లతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఇప్పటి వరకు సుమారు 30 మంది మృతి చెందారన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళ కమిషన్ చైర్పర్సన్ సునీతా రెడ్డి అండదండలతో అధికార పార్టీ నాయకులు చెరువుల్లో వాగుల్లో నుంచి మట్టి ఇసుకను అక్రమంగా తరలిస్తూ కోట్లు సంపాదించుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మట్టి ఇసుకను తరలింపును నిలిపి వేయాలని మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని. ఇప్పటివరకు తరలించిన ఇసుక మట్టిని రికవరీ చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. లేకుంటే ఇక్కడి నుంచి కదిలేది లేదని ఆర్డీవో కార్యాలయం ముందు బైటాయించారు. దీంతో మండల తహసీల్దార్ ఆంజనేయులు స్పందించి మీ డిమాండ్లను ఉన్నతాధికారులకు నివేదిక పంపి వారి ఆదేశాల మేరకు అక్రమ మట్టి తరలింపు నిలిపి వేస్తామని. మట్టి మాఫియాపై చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. దీంతో అఖిలపక్ష పార్టీల నాయకులు నాయకులు ధర్నాను విరమించారు. అంతకుముందు మట్టి మాఫియా ఆగడాలను నిరసిస్తూ నర్సాపూర్ పట్టణంలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో బందు చేపట్టారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు ఆంజనేయులు గౌడ్, బాల్రాజ్, చంద్రయ్య, అశోక్, ఆంజనేయులు గౌడ్, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
శుక్రవారం 16 జూన్ 2023



ఊరురా ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం



నవతెలంగాణ-మర్కుక్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా మండలం లోని అన్ని గ్రామాలలో ర్యాలీలు, జాతీయ జెండ ఆవిష్కరణ, సఫాయి కార్మికులకు సన్మానం ప్రశంస పత్రాలు అందచేయటం వంటి కార్యక్రమాలను సర్పంచుల అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసిలు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు , కో ఆప్షన్ సభ్యులు ,వివిధ శాఖల డైరెక్టర్లు, రైతు బంధు సమితి అధ్యక్షులు,ఏఫ్ఏలు,ఏఎన్ఎంలు,అంగన్‌వాడీ టీచర్లు,, ఆశ వర్కర్లు, తదితరులున్నారు.

సిద్దిపేటలో మంత్రులకు ఘన స్వాగతం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణానికి వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కోసం వచ్చిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావులకు సిద్దిపేట నాయకులు ఘన స్వాగతం పలికారు. మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, సిద్దిపేట అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు సభ్యుడు మూరంశెట్టి రాములు , పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రాజనర్సు, తెలంగాణ దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల చంద్రం, కౌన్సిలర్లు, నాయకులు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు.

నాడు వెనుకంజ.. నేడు ముందంజ

- సమగ్రాభివృద్ధిలో పెరుకబండ గ్రామం
- రూ.1.56 కోట్లతో గ్రామాభివృద్ధి పనులు
- నూతన గ్రామ పంచాయతీల్లో ఆదర్శం
- పరిశుభ్రతే ప్రధాన ధ్యేయంగా పాలకవర్గం తీర్మానం
- పైలెట్ గ్రామంగా ఇంటింటా ఇంకుడు గుంత, మరుగుదొడ్డి నిర్మాణం
- భూగర్భజలాల వృద్ధికి రూ.7 కోట్లతో చెక్ డ్యాం నిర్మాణానికి ప్రణాళిక
- ప్రజల భాగాస్వామ్యంతో గ్రామాభివృద్ధికి ప్రత్యేక చొరవ







నవతెలంగాణ-బెజ్జంకి

పెరుకబండ గ్రామం కనీస సదుపాయాల్లేని స్థితిలో గుండారం గ్రామ పంచాయతీ నుండి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటైంది. గ్రామంలో ఉన్న వనరులను వినియోగించుకుంటూ నేడు పెరుకబండ గ్రామం సమగ్రాభివృద్ధిలో ముందుకు సాగుతోంది. గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు ప్రజలను సమన్వయం చేసుకుంటూ స్థానిక ప్రజాప్రతినిధులను భాగాస్వాములను చేస్తూ గ్రామాభివృద్ధికి సమష్టిగా ముందడుగు వేస్తున్నారు. నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటైన పెరుకబండ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ఎంపీపీ లింగాల నిర్మల ప్రత్యేక చొరవ వహించి దత్తత తీసుకోవడం... స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పూర్తి స్థాయిలో సహకారం అందించడం.. అధికారులు గ్రామాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం.. ప్రజల సూచనలను పాటించడం వంటి అంశాలు గ్రామ సమగ్రాభివృద్ధికి సోపానాలుగా నిలిచాయి. బావితరాలకు సత్ఫలితాలు ఇచ్చేల శాశ్వతంగా నిలిచిపోయే అభివృద్ధి పనులను చేపడుతూ గ్రామ సర్పంచ్ కర్రావుల సరోజన తనదైన శైలిలో కృషి చేస్తున్నారు.ప్రజల సమిష్టి సహకారంతో పెరుకబండ గ్రామం అభివృద్ధి సాదిస్తూ సమగ్రాభివృద్ధిలో ముందుకు వేళ్తుంది.రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలాభివృద్ధికి చేపట్టిన పలు కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ పెరుకబండ గ్రామం పరిశుభ్రంగా గ్రామంగా గుర్తింపు తెచ్చుకుని ప్రభుత్వ అధికారుల నుండి మన్ననలను పొందుతోంది.

> అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గ్రామాలు నేడు నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడి సమగ్రాభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయి. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు అత్యధిక జనాభా కలిగి ఉండడంతో నాడు ఉమ్మడి రాష్ట్రంలో పెరుకబండ అభివృద్ధికి నోచుకోక వెనుకంజకు గురైందనడంలో సందేహం లేదు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన గ్రామ పంచాయతీలతో పెరుకబండ గ్రామం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటై స్వపరిపాలనలో సమగ్రాభివృద్ధిలో నేడు ముందుకు వెళ్తోంది. గతంలో అన్నింటా వెనుకబాటుకు గురై.. నేడు అన్నింటా ముందుకు సాగుతూ మండలంలోని నూతన గ్రామ పంచాయతీలకు ఆదర్శంగా నిలుస్తున్న పెరుకబండ గ్రామంపై నవతెలంగాణ ప్రత్యేక కథనం....

పెరుకబండ గ్రామం జనాభా 693 మంది. మొత్తం ఓటర్లు-450 (మహిళలు-228, పురుషులు- 222). ఇంటింటా ఇంకుడుగుంతలు, మరుగుదొడ్డి నిర్మాణం చేపట్టారు. నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటైన పెరుకబండ గ్రామాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు చొరవతో పరిశుభ్రంగా గ్రామంగా తీర్చిదిద్దేలా గ్రామ సర్పంచ్ ప్రణాళిక రూపొందించారు. ఇంటింటా ఇంకుడుగుంత, మరుగుదొడ్డి నిర్మించి పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ చేపట్టిన కార్యక్రమాలతో పరిశుభ్రంగా గ్రామంగా ప్రశంసలందుకుంటోంది. గ్రామంలో ప్రధాన రోడ్లపై సీసీ రోడ్డు నిర్మాణం, వీధి దీపాలు, పరిసరాల పరిశుభ్రత, హరితహారం కార్యక్రమం చేపట్టి ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు విరివిగా నాటి సంరక్షించేలా చర్యలు చేపట్టారు.

సాగునీరు కోసం చెక్ డ్యాం నిర్మాణం

గ్రామంలోని ప్రజలకు వ్యవసాయమే ప్రధాన జీవనదారం. స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అర్హులైన వారికి పోడు భూములను అందించి సాగులోకి తీసుకువచ్చేందుకు సుమారు రూ.7 కోట్ల నిధులతో చెక్ డ్యాం నిర్మాణం చేపట్టడానికి ప్రణాళిక రూపొందించారు. దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెంది పోడుభూములు సాగులోకి వస్తాయి. గ్రామ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించి అన్ని రంగాల్లో గుర్తింపు తెచ్చుకునేలా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు వెళ్తున్నారు పాలకవర్గం సభ్యులు.

రూ.1.56 కోట్లతో గ్రామాభివృద్ధి పనులు

గ్రామంలో ప్రజలకు వసతుల కల్పనకు సుమారు రూ.1.49 కోట్ల నిధులతో గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.55 లక్షలతో సీసీ రోడ్లు, రూ.3 లక్షలతో బతుకమ్మ ఘాట్, రూ.2.5 లక్షలతో డంపింగ్ యార్డ్, రూ.41 వేలతో పల్లె ప్రకృతి వనం, రూ.22 లక్షలతో రైతు వేదిక, రూ.7 లక్షల జెడ్పీ నిధులతో అంబేద్కర్ సామూహిక భవన ప్రహరీ, రూ.23.49 లక్షలతో గ్రామంలో పరిశుభ్రత పనులు చేపట్టారు. రూ.15 లక్షలతో కల్యాణ మండపం, రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.

ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ధ్యేయం



కర్రావుల సరోజన, సర్పంచ్.

నూతనంగా ఏర్పాటైన పెరుకబండ గ్రామ పంచాయతీని మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, ప్రజల సూచనలతో గ్రామ పైలెట్ ప్రాజెక్టుగా ఇంటింటా ఇంకుడుగుంతలు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాం. ఎంపీపీ గ్రామాన్ని దత్తత తీసుకోవడంతో 30 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో గ్రామంలోని ప్రధాన రోడ్లపై మురుగు, చెత్తాచెదారం కనపడకుండా ప్రజలను భాగాస్వామ్యం చేశాం. శిథిలావస్థకు చేరిన పురాతన ఇళ్లు, బావులను, ముళ్లపొదలను యంత్రాలతో తొలగించి పరిశుభ్ర గ్రామంగా తీర్చిదిద్దాం. నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటైన పెరుకబండ గ్రామాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా.

ఓడీఎఫ్ ప్లస్ గ్రామంగా తీర్చిదిద్దాం



జి.రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి

బహిరంగ మల విసర్జన, ప్లాస్టిక్ వస్తువుల వినియోగించడం వంటి వాటిని నిషేధించి ఓడీఎఫ్ ప్లస్ గ్రామంగా తీర్చిదిద్దాం. తడి,పొడి చెత్తను వేరుగా చేస్తూ గ్రామంలోని మురుగును వృథా చేయకుండా భూగర్భ జలాలు వృద్ధి చెందేలా ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి వినియోగంలోకి తీసుకువచ్చాం. గ్రామాభివృద్ధిలో గ్రామస్తులను భాగాస్వామ్యం చేస్తున్నాం. పాలకవర్గం సభ్యుల సమన్వయంతో గ్రామాభివృద్ధికి పని చేస్తున్నాం.

అలరించిన దశాబ్ది కవి సమ్మేళనం



నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చేర్యాల పట్టణ కేంద్రంలోని వికాస్ గ్రామర్ స్కూల్‌లో చేర్యాల రచయితల సంఘం ఆధ్వర్యంలో స్థానిక కవులు, రచయితలతో మహా కవి సమ్మేళనం చెరసం అధ్యక్షుడు మంగళగిరి రామచంద్రమూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సుమారు 15 మంది కవులు తెలంగాణ దశ దిశ అంశాలుగా కవితలు, పద్యాల రూపం లో కవితా గానం చేశారు.అనంతరం చేర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ కుమార్ రెడ్డి మాతృమూర్తి ఉమారాణి పుట్టినరోజు సందర్భంగా కవులకు పారితోషికం తో పాటు ఘన సత్కారం చేశారు. కవులను గుర్తించి సత్కరించడం చేర్యాల చరిత్రలోనే అద్భుతం అని కవులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరసం కార్యదర్శి ఎలికట్టె ఐలయ్య, ఉపాధ్యక్షుడు ఉప్పల ప్రభాకర్, మల్లావజ్జుల శర్మ, ఉమాదేవి,పాశి కంటి వెంకట రమణ, జనార్ధన్, శ్రీనివాసరెడ్డి.భీపాల్,కాపర్తి రాజేశం లు పాల్గొని కవితా గానం చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సర్వీస్ పర్సన్లను నియమించాలి

- టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పన్యాల జనార్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-తొగుట

మన ఊరు-మన బడి అమలు జరుగుతున్న పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత కొట్టొచ్చినట్టు కనబడుతుందని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పన్యాల జనార్దన్ రెడ్డి ఆరోపించారు. గురువారం నవతెలంగాణతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాగా కృషి చేశారని తెలిపారు. పాఠశాలలో స్కావెంజర్లు లేకపోవడం వల్ల పారిశుద్ధ్యం లోపించిందన్నారు. జూన్ 12న పాఠ శాలలు ప్రారంభమైన తరగతి గదిలో బూజు చెత్త చెదారం పేరుకుపోయి దుమ్ము దూళి ఆహ్వానం పలుకుతుందన్నారు.గ్రామపంచాయతీ సిబ్బంది పని ఒత్తిడి వల్ల పాఠశాల వైపు తొంగి చూడకపో వడం,ఒకవేళ వచ్చిన పూర్తిస్థాయిలో పాఠశాలను శుభ్రపరచక పోవడం వల్ల ఎక్కడ వేసిన గొంగడు అక్కడే అన్న చందంగా ఉందన్నారు.ఇలాంటి దుర్భర పరిస్థితులు పాఠశాలలు ప్రారంభించడం బాధాకరం అన్నారు. నేటికీ బడిబాట కార్యక్రమం లో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అంతగా లేక పోవడం వల్ల పిల్లల నమోదు అంతంత మాత్రమే పెరిగిందన్నారు.మన ఊరు-మన బడి కార్యక్రమం అమలు జరుగుతున్న పాఠశాలల్లో మౌలిక వస తుల కొరత కొట్టొచ్చినట్టు కనబడుతుందని అన్నా రు.కనీస వసతుల లేమితో కనిపిస్తున్న తరగతి గదులను చూసి విద్యార్థులు అసౌకర్యానికి గుర వుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కావున ప్రభు త్వం వెంటనే చొరవ తీసుకొని పాఠశాలల్లో సర్వీస్ పర్సన్ లను నియమించి పాఠశాల పారిశుద్ధ్యానికి చొరవచూపి మౌలిక వసతులను మెరుగుపరచాల ని డిమాండ్ చేశారు.

రెండో రోజూ ఎంపీ ఇంటిపై ఐటీ దాడులు రాజకీయ కక్ష సాధింపు

- ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్



నవతెలంగాణ -గజ్వేల్

రెండో రోజూ ఎంపీ ఇంటిపై ఐటీ దాడులు రాజకీయ కక్ష సాధింపు చర్య అని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. రోజు రోజుకు సచ్చుపడుతున్న మతతత్వ పార్టీ బీజేపీ వ్యక్తిగత దాడులపై దృష్టి పెట్టడం సిగ్గుచేటన్నారు. గురువారం ఆయన గజ్వేల్ లో మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి రెండవ రోజు కూడా ఐటీ దాడులు కొనసాగడంపై బీజేపీ హస్తం ఉందని మండిపడ్డారు. దేశంలో రాష్ట్రంలో బిజెపి పార్టీని ప్రజలు ఛీకుడుతున్నారని భావంతో ఈ దాడులకు దిగుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి దేశంలో వస్తున్నటువంటి ఆదరణ చూసి ఓర్వలేక బిజెపి ప్రభుత్వం కేంద్ర సంస్థలతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ రాష్ట్రంలో ఉన్న ఎంపీ ఎమ్మెల్యే ఇండ్లపై ఐటి ఈడి దాడులు పాల్పడుతుంది మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఇంటిపై ఐటి దాడులు నిర్వహించి రాజకీయ లబ్ది పొందాలనుకుంటున్నారు. రాష్ట్రంలో బిజెపి దిగజారి పోతుంది ప్రజల మైండ్ సెట్ ను మార్చడానికి అబద్ధపు ప్రచారాలతో ప్రజలను అయోమయానికి గురిచేసి రాజకీయ లబ్ది పొందాలన్నదే బిజెపి లక్ష్యం కోసం ఈ దాడులకు దిగుతుందన్నారు. ఇందులో భాగంగానే రెండవ రోజు కూడా మెదక్ పార్లమెంట్ సభ్యుడైన కొత్త ప్రభాకర్ రెడ్డి ఇంటిపై సోదాలు చేసి రాజకీయ లబ్ధి కోసమే ఈ దాడులు నిర్వహిస్తున్నారని ప్రజలకు అర్థమైందన్నారు.

గ్రామాలకు వన్నెతెచ్చిన పల్లె ప్రకృతి వనాలు

- పల్లెప్రకృతి దినోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ పెర్యాల నవ్య



నవతెలంగాణ-కోహెడ

గ్రామాలలో పల్లెప్రకృతి వనాలతో వన్నెతెచ్చే విధంగా ఉన్నాయని సర్పంచ్ పెర్యాల నవ్య దేవెందర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయితి కార్యాలయంలో తెలంగాణ ఉత్సవాలలో భాగంగా జాతీయజెండాను ఎగరవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటుకు ముందు ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కోన్నారని స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాలలో అనేక సమస్యలు ఉండేవని అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. అనంతరం 16 మంది పారిశుధ్య కార్మికులను శాలువాతో సత్కరించి దుస్తులు, సబ్బులు, కొబ్బరి నూనె, గ్లౌజులు, బూట్లు తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, ఉపసర్పంచ్ యాద అశోక్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, మాజీ ప్రజాప్రతినిధులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు ఆయాలు, ఐకెపి సీఏలు, వివోలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో వివిధ ఫంక్షన్ హాల్లో నిర్వహించే కార్యక్రమంలో మిగిలిపోయిన భోజనాన్ని పేదలకు పంచుతున్నామని నేను సైతం ట్రస్ట్ సభ్యులు ఆకారం శ్రీకాంత్, కుమార్ తెలిపారు. గురువారం పలు ఫంక్షన్ హాల్‌లో పెళ్లిళ్ల పేరంటాలు జరగడంతో అక్కడ మిగిలిపోయిన భోజనాన్ని పేదలు నివసిస్తున్న ప్రాంతానికి ఆటో ద్వారా తీసుకపోయి అందిస్తున్నామన్నారు. డేరాలు వేసుకొని జీవిస్తున్న పేదలకు ఈ అన్నదానం మాకెంతో ఆనందంగా ఉందని వారు తెలిపారు. ఫంక్షన్ హాల్ నిర్వాకులు తమకు సమాచారం ఇస్తున్నారని వారు చెప్పారు. కొంతమంది ఆకలి తీర్చాలని తపన తమలో ఉందన్నారు. రెండు పూటలా భోజనం చేయలేని కుటుంబాలు పట్టణంలో చాలా వరకు ఉన్నాయని అలాంటి వారిని గుర్తించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు తెలిపారు. గజ్వేల్‌తో పాటు చుట్టుపక్కల ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే కార్యక్రమంలో అన్నం మిగిలితే తమకు సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం



నవతెలంగాణ-నంగునూరు: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో పల్లె ప్రగతి దినోత్సవం నిర్వహించారు. గ్రామపంచాయతీల వద్ద జాతీయ జెండాలను గ్రామ సర్పంచులు ఆవిష్కరించారు. ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. గ్రామాల్లో ర్యాలీలు తీశారు. గ్రామపంచాయతీ కార్మికులను సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. గ్రామ పంచాయతీలు ఏర్పడినప్పటినుండి జరిగిన అభివృద్ధి పనులు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, వార్డ్ సభ్యులు, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదింటి కుటుంబానికి అండగా సోలిపేట



నవతెలంగాణ-దుబ్బాక రూరల్: ఉమ్మడి దుబ్బాక మండలం(అక్బర్ పేట భూంపల్లి మండల) పరిధిలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన అవుసుల రాములు చారి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని గురువారం వారి కుటుంబానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగారెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి రూ.ఐదు వేల ఆర్థిక సహాయాన్ని చిట్టాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్ఎస్ కార్యదర్శి ర్యాకం శ్రీరాములు,మాజీ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పెంటి కిషన్, నాయకులు మంతూరి శ్రీనివాస్, జంగి సత్యనారాయణ, కమటం రవి, సిద్ధిని యాదయ్య, నర్సింహచారి, సిద్ధిని రాజమల్లు, జంగీ కిషోర్, జంగి సతీష్, కమటం రాజు ఉన్నారు.

సిద్దిపేటకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-నంగునూరు: సిద్దిపేటలో ఐటీ టవర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గురువారం నంగునూరు మండలం నుంచి 30 బస్సుల్లో బీఆర్ఎస్ శ్రేణులను తరలించారు. రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావులు హాజరైన సభకు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్వీ నాయకులు పాల్గొన్నారు.

పీటారా కంపెనీ తినుబండారాలు రద్దు చేయాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా
- దేశాయ్ బీడీ కంపెనీపై చర్యలు తీసుకోవాలి
- తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి జి.భాస్కర్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

పీటారా కంపెనీ పేరుతో దేశాయి బీడీ యాజమాన్యం తిను బండారాలను మార్కెట్లోకి తీసుకొచ్చి.. బీడీ కార్మికులను కొనుగోలు చేయాలని చేస్తున్న ఒత్తిడిని ఉపసంహరించుకోవాలని, వెంటనే దేశాయి బీడీ కార్మికులకు పిటారా కంపెనీ పేరుతో సరఫరా అవుతున్న పల్లీలు, బఠాణీ, చిప్స్ ప్యాకెట్లు రద్దు చేయాలని తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి జి.భాస్కర్ డిమాండ్ చేశారు. కార్మికులపై పడుతున్న అదనపు భారం, శ్రమ దోపిడీని నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో దుబ్బాక మండల కేంద్రంలోనీ తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం దేశాయ్ బీడీ కంపెనీలపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ సలీమ్ మియాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బీడి%a% సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధనకార్యదర్శి జి.భాస్కర్ మాట్లాడుతూ" దుబ్బాక మండల కేంద్రంలోని దేశాయి బీడీ పరిశ్రమ" పిటార కంపనీ పేరుతో " కురుకురే ప్యాకెట్లతో పాటు ఇతర (తినుబండారాల) ప్యాకెట్లను కొనాలని దేశాయ్ బీడీ పరిశ్రమ బీడీ కార్మికులపై ఒత్తిడి చేయడంతో పాటు వివిధ బ్రాంచీలలో పనిచేస్తున్న బీడీ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. దేశాయ్ బీడి కంపనీ పైన చట్టరీత్య చర్యలు తీసుకొని బీడీ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మార్కెటింగ్ కొరకు బీడీ కార్మికులపై "కురుకురే ప్యాకెట్ల"ను బలవంతంగా కొనుగోలు చేయించడం సరైన పద్ధతి కాదన్నారు. బీడీ కార్మికులు ఆకు,తంబాకు కొరకు మరియు బీడీలు చుట్టి టేకేదారుకు అప్పగించేటప్పుడు 'కురుకురే ప్యాకెట్లను తీసుకోవాలని, వాటిని అమ్మి (ఒక్కొక్క ప్యాకెట్టు ఖరీదు ఐదు రూపాయలు చొప్పున) నెలకు రూ"300 నుండి రూ"500 వరకు డబ్బులు తీసుకురావాలని ప్రతి కార్మికురాలకు టేకేదారులు బలవంతంగా ఒత్తిడి చేయడం మానుకోవాలన్నారు. గత రెండు నెలలుగా ఈ స్నాక్స్ (తినుబండరాలు)తిని చిన్న పిల్లలు అనారోగ్యంతో హాస్పిటల్ భారీన చేరుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మరోవైపు దేశాయ్ బీడీ యాజమాన్యం ఒత్తిడిని వ్యతిరేకించే టేకేదారులపై, బీడి కార్మికుల పైన యాజమాన్యం కక్షసాధింపు చర్యలకు పాల్పడుటం ఎంతవరకు సమంజసం అన్నారు..బీడీ కార్మికులు ప్యాకెట్లు ఇంట్లోనే నిల్వ చేసుకొని డబ్బులు చెల్లించాల్సిన దుస్థితిని నేడు దేశాయ్ బీడీ కంపెనీతీసుకొచ్చిందని మండిపడ్డారు. బీడీ కార్మికులకు ఆకు, తంబాకులో కోతలు విధిస్తూ నేడు ఈ ముడిసరుకులు కొనుగోలు చేసి బీడీలు తయారు చేయటంతో కనీస వేతనాలు లేక అల్లాడుతన్న కార్మికులను యాజమాన్యాల ఒత్తిడి చేయడంతో అనారోగ్య సమస్యలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారని. ఈపరిస్తితుల్లో యాజమాన్యాలు కార్మికులపై అదనపు ఆర్థిక భారాన్ని మోపడం బాధాకరమని అన్నారు. వెంటనే దేశాయ్ బీడీ పరిశ్రమ యాజమాన్యం పైన తగు చర్యలు తీసుకోని ఈ పిటార తినుబడారాల ప్యాకెట్లు అమ్మకాన్ని వెంటనే నిలుపుదల చేసి బీడీ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు లలిత, పద్మ, వెంకటలక్ష్మీ, నాగలక్ష్మి, కే.పద్మ, రాధ, విజయ, శారద, మంజుల,శ్యామల, లక్ష్మి, లత, పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత చర్యలు చెల్లవు

- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

ప్రజాక్షేత్రంలో గెలువలేక ప్రతిపక్షాలపై కేంద్రంలోని బీజేపీ సర్కార్ దర్యాప్తు సంస్థలతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై ఐటీ తనిఖీల చేయడం దారుణమను అన్నారు.అందరికి తెరిచిన పుస్తకంలా ఉన్న ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై తెల్లని కాగితంపై నల్లని గీతలు గీసే ప్రయత్నం చేస్తున్నారని, వారి ఆటలు సాగవన్నారు. 1986 నుంచి వ్యాపార రంగంలో ఉన్న ఎంపీ నిబంధనల ప్రకారమే నడుచుకుంటు న్నాడన్నారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తున్న ఎంపీ పై ఓర్వ లేకనే ఐటీ తనిఖీలు చేసి దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో బీజేపీ నాయకులు అక్రమాలకు పాల్పడటం లేరా, ఒక్క బీజేపీ నాయకుని మీదనైనా చర్యలు తీసుకున్నారా అని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజే పీ ప్రభుత్వం రెండే పనులు చేస్తుందని, ఎదురు తిరిగిన వారిపై సీబీఐ, ఈడి, ఐటీ దాడులకు పాల్ప డుతుందని ఆరోపించారు. పెట్రోల్,డీజిల్,వంట గ్యాస్,ఎరువుల ధరలు పెంచుతు సమాన్యులపై మోయలేని భారం వేయడం సరి కాదన్నారు.తెలం గాణలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గంగుల కమలాకర్,జగదీశ్వర్ రెడ్డి పీఏ, ఎంపీ వద్దిరాజుల మీద ఐటీ దాడులు చేసి కేంద్ర ప్రభు త్వం సాధించింది ఏమి లేదన్నారు.స్వతంత్ర ప్రతి పత్తి ఉన్న కేంద్ర దర్యాప్తు సంస్థలు నిష్పక్ష పాతంగా వ్యవహరించాలని,కానీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ స్వంత రాష్ట్రం గుజరాత్ లో వంతెనలు కూలిపోతున్నా, మరోవైపు రైళ్లు పట్టాలు తప్పుతూ ప్రమాదాల బారిన పడిన పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం సమంజసం కాదన్నారు.ముందు వాటి మీద దృష్టి పెట్టాలని కోరారు. ఎవరెన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు. సమావేశంలో రైతు బంధు అధ్యక్షులు బండారు స్వామిగౌడ్, నాయకులు పిట్ల వెంకటయ్య, పాత్కుల స్వామి, బెజ్జనమైన గణేష్,శ్రీనయ్య,ఎంగలి కిష్టయ్య, కుమ్మరి కనకయ్య తదితరులు ఉన్నారు.

కళాకారులకు సాయం అందించిన కృష్ణారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ : సాంస్కృతిక కళాకారుల బృందం సభ్యులకు గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి సాయం అందించారు. గురువారం మహతి ఆడిటోరియంలో సాంస్కృతిక కళాకారులకు రూ.10 వేల సాయాన్ని అందజేశారు. ఈ నెల 2 నుంచి ప్రారంభమైన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొంటూ ఆటపాటలతో అలరిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసే విధంగా గ్రామాల్లో కళాకారులు చేపడుతున్న ప్రదర్శనలతో ప్రజలు ఎంతో ఆకర్షితులవుతున్నారని కృష్ణారెడ్డి అన్నారు. ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, ఎంపిటిసి అశోక్ పాల్గొన్నారు.

మడలేశ్వర శీతలా దేవిని దర్శించుకున్న మైనంపల్లి రోహిత్ రావు



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల పరిధిలోని నందిగామ గ్రామంలో నూతనంగా నిర్మించబడ్డ మడలేశ్వర శీతలదేవి విగ్రహ ప్రతిష్ట కళ్యాణ మహెూత్సవంలో భాగంగా రజక సంఘం కులస్తుల ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ మైనం పల్లి రోహిత్ రావు హాజరై మడలేశ్వర శీతల దేవిని దర్శించుకున్నారు. రజక సంఘం కులస్తులు ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన తిరుగుతూ గ్రామాలలో ప్రజల సమస్యలు తీర్చేందుకు మైనంపల్లి సేవాసమితి, సోషల్ ఆర్గనైజేషన్ సర్వీస్ ద్వారా ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి సోషల్ సర్వీస్ సభ్యులు శ్రీకాంత్ సాగర్, లింగుస్వామి, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పరశురాం గౌడ్, అనిల్ గౌడ్, భరత్, భాస్కర్ గౌడ్, కాస రాజేష్, జాల శ్రీకాంత్, గుమ్ముల అజయ్, శ్రీకాంత్, యాదగిరి, నాగరాజు, దేవరాజ్, పాల్గొన్నారు.

కొన్న ప్రతి వస్తువుకు రశీదు పొందాలి

జిల్లా తునికల కొలతల అధికారి సుధాకర్



నవ తెలంగాణ-టేక్మాల్

వినియోగదారులు వస్తువులను కొన్న తర్వాత తప్పకుండా రసీదును తీసుకోవాలని జిల్లా తునికల కొలతల అధికారి సుధాకర్ చెప్పారు. రసీదు తీసుకోకుంటే ఆ వస్తువుకు విలువే ఉండదన్నారు. గురువారం మండల పరిధిలోని పుసంగి గ్రామంలో వినియోగదారుల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో ప్రతి వస్తువు నకిలీగా ఉంటుందని, అసలు ఏదో నకిలీ ఏదో గుర్తించలేని స్థితిలో ఉన్నామన్నారు. వినియోగదారులకు న్యాయం జరగాలంటే కొన్ని వస్తువులకు రిసీవ్ రసీదు తీసుకుంటేనే ఆ వస్తువు చెల్లుబాటు అవుతుందన్నారు. వస్తువులో నాణ్యత తునిఖీలు కొలతల్లో మోసం వంటి వాటిని గుర్తించాలి అంటే రసీదు తప్పనిసరి అన్నారు. సమస్యలు పరిష్కారం కాకుంటే కోర్టు ద్వారా పరిష్కరించుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ యూసుఫ్ అలీ వినియోగదారుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డాకూరి వెంకటేశం గ్రామస్తులు ఉన్నారు. సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా తౌమికీలు కొలతల అధికారి సుధాకర్

ఎస్సీ కమ్యూనిటీ భవనానికి భూమి పూజ



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్‌లో ఎస్సీ మాల కమ్యూనిటీ భవనానికి బుధవారం మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాద్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి హజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నేతృత్వంలో సంబండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. మర్కుక్ మండల కేంద్రంలో ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ కి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్ రెడ్డి రెడ్డి,రెడ్డి సంఘం మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పపోల్ల రాజు,మాల సంఘం పెద్దమనుషులు పెంబర్తి బిక్షపతి, ర్యాకం నాగరాజు, పెంబర్తి నాగరాజు, ర్యాకం లక్ష్మయ్య, నీలం రమేష్, గోవర్ధన్, వుసికల వెంకటేష్, ర్యాకం స్వామి తదితరులున్నారు

కృత్రిమ గర్భధారణ చేయిస్తే మేలు జాతి దూడలు జన్మిస్తాయి

ఎంపీటీసీ మాష్టి సుమలత కనకయ్య



నవతెలంగాణ-తొగుట

కృత్రిమ గర్భధారణ చేయిస్తే మేలు జాతి దూడలు జన్మిస్తాయని ఎంపీటీసీ మాష్టి సుమలత కనకయ్య అన్నారు. గురువారం మండలం పెద్ద మసాన్ పల్లి గ్రామంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వారి ఆదేశానుసారం మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోపాల మిత్రుల ద్వారా కృత్రిమ గర్భధారణ చేయిస్తే మేలు జాతి దూడలు జన్మిస్తాయన్నారు. ఈ దూడలు రేపటి గేదెలుగా అధిక పాల దిగు బడిని ఇస్తాయని పాడి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెట్టు వరలక్ష్మి స్వామి, గోపాల మిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, గోపాల మిత్ర మహేందర్ రెడ్డి, పాడి రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎవరు బాగుపడ్డారని దశాబ్ది ఉత్సవాలు?

- బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ధ్వజం
- రైతులు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారని ఆరోపణ
- మంత్రి మంజూరీ చేసిన నిధులు దుర్వినియోగమవుతున్నాయని అసహనం
- సమస్యల వినతి కోసం మంత్రి సమయమివ్వాలని ప్రత్యేక విజ్ఞప్తి



నవతెలంగాణ-బెజ్జంకి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానంతరం అధికారం చేపట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్రంలో ఎవరు బాగుపడ్డారని ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తోందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ద్వజమెత్తారు. రేపు మండలంలో రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హారీశ్ రావు పర్యటన దృష్ట్యా మండలంలోని ప్రజలకు నెలకొన్న సమస్యలపై విన్నవించడానికి గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రత్నాకర్‌రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. మండల కేంద్రానికి అనుసందానమైన అయా గ్రామాల బీటీ రోడ్లు మరమ్మతుల్లేక గుంతలుపడి ప్రమాదకరంగా మారాయన్నారు. బేగంపేట ప్రధాన రోడ్డు నిర్మాణ పనుల్లో జాప్యం జరగడం వల్ల కంకర రాళ్లతో ప్రయాణం నరకయాతనంగా మారిందని త్వరతగతిన పూర్తయ్యేలా మంత్రి చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తమ ఇష్టానుసారంగ వ్యవహరిస్తూ మిల్లర్లతో కుమ్మక్కై తరుగుపేరున కొతలు విదిస్తూ రైతన్నలను దోపిడి చేస్తున్నారని..నేటికి కొనుగోలు కేంద్రాల్లో వరిధాన్యం విక్రయించిన రైతులకు నగదు జమచేయడంలో జరుగుతున్న జాప్యం వల్ల వానకాలం పంటల సాగుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రైతు రుణమాఫీ హామీ పూర్తి స్థాయిలో అమలవ్వకపోవడం వల్ల రైతులు దిగాలు చెందుతున్నారని, ఆర్హులైన రైతులకు ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయాలని కోరారు. మంత్రి హారీశ్ రావు మంజూరీ చేసిన నిధులను మళ్లించి గుత్తేదారులు మండలంలోని అయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు చేపట్టారని..గుత్తేదారులు చేపట్టిన పనులను అధికారులు పర్యవేక్షణ చేయకపోవడం అక్రమాలకు తావివ్వడమేనని వాపోయారు. మంత్రి మంజూరీ చేసిన నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రత్యేక అధికారులతో పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేసిన అనంతరమే ప్రజాధనం దుర్వినియోగమవ్వకుండా నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి శంకుస్థాపన చేసిన రేగులపల్లి, చీలాపూర్, బెజ్జంకి బీటీ రోడ్డు నిర్మాణ పనులు ఆర్ధాంతర నిలిచిపోయాయని పూర్తయ్యేల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.చీలపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరి నెలమట్టమయ్యే దుస్థితి నెలకొందని..నూతన పాఠశాల, అంగన్వాడీ భవన నిర్మాణానికి నిధులు మంజూరీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు శానగొండ శ్రావణ్,రొడ్డ మల్లేశం,మైల ప్రభాకర్,డీవీ రావు,అయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

మంత్రికి కాంగ్రెస్ శ్రేణుల ప్రత్యేక విజ్ఞప్తి

రేపు మంత్రి హారీశ్ రావు దశాబ్ది ఉత్సవాలకు హజరవుతున్న దృష్ట్యా మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి ప్రజలు ప్రయాణం సాగించే పోతారం క్రాస్ రోడ్డు మీదుగా ప్రయాణం సాగించి గత కొన్నెండ్లుగా గుంతలమయమైన రోడ్డు దుస్థితిని పర్యవేక్షణ చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ అడ్డుకాదని..అభివృద్ధి పనుల పేరునా గుత్తేదారులు పాల్పడుతున్న అవకతవకలు, నాణ్యత లోపాలను ఎత్తిచూపడమేనని.. మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు, చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లోని అవకతవకలపై విన్నవించడానికి మంత్రి ప్రత్యేక సమయమివ్వాలని కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు..

ప్రతి పల్లె అభివృద్ధికి ప్రతీక



- **అవినీతి రహిత పాలన సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**
- **మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్**

నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి పల్లె అభివృద్ధికి రాష్ట్రం ప్రతీకగా నిలిచిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో దశాబ్ది ఉత్సావాల్లో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవ వేడుకల్లో భాగంగా సర్పంచ్ చాడ నవ్య శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ జెండా వందనం అనంతరం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ ప్రతి పల్లెను అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం మన ప్రభుత్వమన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడు గుర్రాల వలె తెలంగాణ ప్రభుత్వం పరిగేడుతుందన్నారు. ఈ సందర్భంగా సఫాయి కార్మికులను ఘనంగా సన్మానించి వారికి సర్టిఫికెట్స్ అందచేసి వారు చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రతి రోజూ పారిశుద్ధ్యాన్ని నిర్వహించాలి. గతంలో రూపొందించుకున్న ప్రణాళిక ప్రకారంగా, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా పరిశుభ్రంగా ఉండేలా కృషి చేస్తున్న గ్రామ కార్యదర్శిలను కూడా కొనియాడారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆనందం, ఉప సర్పంచ్ చంద్రకళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరిమోద్దీన్, ఏపిఎం యాదగిరి, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు రమేశ్ గౌడ్, అహ్మద్, నిజామోద్దీన్, ప్రభాకర్, వార్డు సభ్యులు బుచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి, ఎల్లయ్య, నాంపల్లి, సంతోష్, మహిళలు, పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రణాళికతో 'పల్లెల ప్రగతి'







నవతెలంగాణ-బెజ్జంకి : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించి అమలు చేసిన ప్రణాళికతోనే రాష్ట్రంలోని పల్లెలు ప్రగతి సాధించాయని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల కొనియాడారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం మండలంలోని అయా గ్రామాల ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి పల్లె ప్రగతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పల్లె ప్రగతి సంబురాల్లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతలో ప్రధాన పాత్ర పారిశుధ్య కార్మికులదేనని వారి సేవలు ఎనలేనివన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి ఎంపీటీసీ గుభిరే శారధతో కలిసి సర్పంచ్ నూతన ఏకరూప దుస్తులను పంపిణీ చేసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామాభివృద్ధిలో చేపట్టిన పనులను ప్రత్యేకాధికారి అంజయ్య పరిశీలించి గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, సిబ్బందిని అభినందించారు. వార్డ్ సభ్యులు సంగ కవిత, లింగాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, మహిళ సంఘాల సభ్యులు, గ్రామస్తులు హజరయ్యారు.

నవ తెలంగాణ-ములుగు : దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మామిడియాల గ్రామపంచాయతీ లో పల్లె ప్రగతి దినోత్సవం సర్పంచ్ నాగరాణి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . అందులో భాగంగా గ్రామ పంచాయతీ నుంచి ర్యాలీగా గ్రామ ప్రజలతో కలిసి వెళ్లారు . గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ నగరాణి శ్రీనివాస్ గౌడ్ జాతీయ జెండాను ఎగరవేశారు. గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సభను ఏర్పాటు చేశారు . గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. అనంతరం గ్రామ పంచాయతీలో గల పారిశుద్ధ్య కార్మికులను సన్మానించి, ప్రశంసా పత్రాలు అందించి, బట్టలను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో 9వ వార్డు మెంబర్ పొట్ట విజయ ,సెక్రేటరి రాజు , గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మద్దూరు : గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో నాడు నేడు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించారు. అనంతరం మేక సంతోష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు ఏనాడు గ్రామాల్లోని ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని సీఎం కేసీఆర్ ప్రతి గ్రామపంచాయతీకి ప్రతినెల ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన గుర్తు చేశారు అదేవిధంగా మద్దూరు దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించి నాడు నేడు పై గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి, సర్పంచులు జనార్ధన్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, సుదర్శన్, నాంపల్లి సవిత చంద్రశేఖర్, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి ,ఆలేటి రజిత యాదగిరి, గంగి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, దోమ బాలమణి బాలకృష్ణ ,తాళ్లపల్లి రాజమ్మ, దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, ఎంపీటీసీలు గుజ్జుక సమ్మయ్య, బోప్ప కనకమ్మ, కూరెల్ల రాజు గౌడ్, ఉప సర్పంచులు ఎండి ఆరిఫ్, మేక మాధవి గోపాల్, బెడద కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ విశ్వ విద్యాలయం, టెండ్రిల్స్ నేచురల్స్ ఎల్ఎల్పీ మధ్య అవగాహన

నవ తెలంగాణ ములుగు

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చరల్ యూనివర్శిటీ, టెండ్రిల్స్ నేచురల్స్ ఎల్ఎల్పీ, హైదరాబాద్ మధ్య 15-6-2023న యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, ములుగులో అవగాహన ఒప్పందంపై వైస్ ఛాన్సలర్ డా.బి. .నీరజ ప్రభాకర్, యూనివర్సిటీ అధికారులు సంతకం చేశారు. ఔషధ, సుగంధ పంటలలో ఉత్పాదకతను పెంపొందించడం ద్వారా సాగు అంశాలలో ఉత్తమ పద్ధతులు మార్పిడి చేయడం, ఔషధ, సుగంధ పంట సాగులో ఎక్కువ మంది రైతులను ప్రోత్సహించడానికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం, పరిశోధన ప్రాజెక్టులలో సహకరించడం వంటి సాంకేతిక సహకారాన్ని ఎంఓయూ ప్రధాన ఎజెండా, ఔషధ, సుగంధ పంటలు, వ్యవసాయ స్థాయిలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందడానికి విద్యార్థి సంఘం రైతులతో సంభాషించడానికి అవకాశం కల్పించింది.

దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

నవతెలంగాణ-పటాన్చెరు

మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు భక్తి భావం పెంపొందించుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం భానూరు గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ శాంతయ్య, బీడీఎల్ సిఐ వినాయక్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ డాక్టర్గా నిమ్రాతరుణమ్

నవతెలంగాణ-కోహెడ



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ నిమ్రాతరుణమ్ బుధవారం ఉత్తమ డాక్టర్గా హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే వొడితెల సతీష్కుమార్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ అవార్డు వచ్చేందుకు సహకరించిన మండల ఆరోగ్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అవార్డుతో తనకు మరింత బాధ్యత పెరిగిందని, మండల ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలోకి తీసుకొని మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టేందుకు సహకరిస్తామన్నారు. ఆమెవెంట సీహెచ్వో శబ్దప్రకాష్, ఫార్మసిస్ట్ సమ్మయ్య, స్టాఫ్నర్స్ సృజన, ఎన్సీడీ స్టాఫ్నర్స్ శ్యామల, సుభద్ర, వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

ఘనంగా రామాలయం వార్షికోత్సవం

నవతెలంగాణ-మద్దూరు: మద్దూరు మండల కేంద్రంలోని రామాలయ 33వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గణపతి పూజ పుణ్యవచనము అఖండ దీపారాధన అంకురార్పణ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి రామలింగేశ్వర స్వామి లకు పాలా భిషేకం తేనాభిషేకం శత రుద్రాభిషేకం రుద్ర హెూమం నిర్వహించారు. సర్పంచ్ జనార్దన్ రెడ్డి, అర్చకులు తిగుళ్ల రామ్మూర్తి శర్మ పార్నంది ఆంజనేయ శర్మ, పానుగంటి తిరుపతయ్య ,ఆలయ నిర్వాహకులు ఉప్పల వైకుంఠం ,నాళ్ళ మల్లేశం, బుస్సా బాలయ్య, తొడుపునూరి జగదీశ్వర్, నాళ్ళ గౌరీషా, జైన బుచ్చయ్య పాల్గొన్నారు

గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మద్దూరు: దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన గీతా కార్మికుడు బందారం ఎల్లయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ పరామర్శించారు. అతని కుటుంబానికి రూ. పదివేల ఆర్థిక సాయం అందించారు. ఎంపీటీసీ చెట్కూరి కళ్యాణి కమలాకర్ యాదవ్, వార్డు సభ్యులు చెట్కూరి వెంకటేశ్వర్లు, నాయకులు ఐలేని మైపాల్, బాలయ్య, రామస్వామి ,రమేష్, సత్యనారాయణ, కనకయ్య, తిరుపతి, వేణు, ఉదయ్, గుండె రాజు, సాయి, హేమంత్ పాల్గొన్నారు

19న మండల సర్వ సభ్య సమావేశం

నవతెలంగాణ-నంగునూరు: నంగునూరు మండల సర్వ సభ్య సమావేశం ఎంపీపీ జాప అరుణాదేవి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 19వ తేదిన ఉదయం 10.30 గం.లకు నిర్వహించనున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్ తెలిపారు. నంగునూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు సమయానికి హాజరు కావాలని కోరారు.

శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై శిక్షణ

నవ తెలంగాణ-ములుగు: ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, ములుగు, సిద్దిపేట, తెలంగాణలో జూన్ 20 నుంచి జూన్ 26, 2023 వరకు 25 మంది రైతులకు "శాస్త్రీయ తేనెటీగల పెంపకం" పై శిక్షణా కార్యక్రమాన్ని జాతీయ తేనెటీగల పెంపకం, తేనె మిషన్, జాతీయ బీ బోర్డు, వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహిస్తుంది. భారత ప్రభుత్వ నిబంధనలు/వాస్తవ సాధారణ తరగతి రైలు/బస్సు/టికెట్లో ఏది తక్కువైతే అది పాల్గొనేవారికి లేదా రైతులకు ప్రయాణ భత్యం చెల్లించబడుతుంది. ఆసక్తి గల రైతులు నరేష్ 9849810511), శశాంక్ 8985972587లో సంప్రదించాలి.

గృహ కార్మికుల కోసం సమగ్రమైన చట్టం తీసుకురావాలి

గృహ కార్మికుల యూనియన్ డైరెక్టర్ సిస్టర్ జెస్సి మేరి, ఫీల్డ్ కోఆర్డినేటర్ పద్మావతి

నవ తెలంగాణ - పటాన్ చెరు



గృహ కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకురావాలని, ప్రభుత్వం వారికి అండగా నిలబడాలని గృహ కార్మికుల యూనియన్ డైరెక్టర్ సిస్టర్ జెస్సి మేరి, ఫీల్డ్ కోఆర్డినేటర్ పద్మావతి డిమాండ్ చేశారు. గురువారం పటాన్చెరు పట్టణంలోని జేపీకాలనీలో గృహ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. గృహ కార్మికులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయటంతో పాటు, సమగ్రమైన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, వారానికి ఒక రోజు సెలవు, గృహ కార్మికులను కూడా కార్మికులుగా గుర్తించి అని సదుపాయాలను కల్పించాలన్నారు. పటాన్ చెరు, రామచంద్రాపురం పట్టణాల పరిధిలోని ఇప్పటివరకు గృహ కార్మికులు మొత్తం 560 మంది సభ్యత్వం తీసుకున్నారని అన్నారు. రానున్న రోజుల్లో గృహ కార్మికుల యూనియన్ లోకి చాలామంది సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని తెలిపారు. జూన్ 16న అంతర్జాతీయ గృహ కార్మికుల దినోత్సవం సందర్భంగా పటాన్ చెరు పట్టణంలో గృహ కార్మికుల అందరితో కలిసి సమావేశం నిర్వహిస్తున్నామని చెప్పారు. గృహ కార్మికుల సమస్యల పైన, వాటి పరిష్కారం కొరకు ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యచరణను రూపొందిస్తామన్నారు. ఈ సమావేశానికి గృహ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కమిటీ సభ్యులు సుజాత గృహ కార్మికులు పాల్గొన్నారు.

మార్కెట్లో 60 రకాల పెటారా ప్యాకెట్స్ పరిచయం చేస్తున్న దేశాయి కంపెనీ

- టెస్ట్ కోసం మొదటగా కార్మికులతో పరిచయం
- ఇతర కంపెనీల కంటే తక్కువ ధరతో ఎక్కువ క్వాలిటీ ఉంటుందన్న కార్మికులు
- రానున్న రోజులలో బీడీ కార్మికులకు ఉపాధి
- బీడీ కార్మికులతో పాటు పెటారా ప్యాకెట్లను కొనుగోలుకు ఆసక్తి చూపుతున్న గ్రామీణ పట్టణ ప్రజలు

నవతెలంగాణ-నిజాంపేట

120 సంవత్సరాలకు పైబడిన దేశాయ్ కంపెనీ ప్రజలకు 60 రకాల తిను బండారాలను మార్కెట్లోకి తెచ్చి ప్రజలకు పరిచయం చేస్తుంది. దేశీ కంపెనీ వారు చీప్స్, ఆల్ మిక్స్, బటాని, కటోర, ముందాల్, వంటి పలు రకాల నాణ్యమైన క్వాలిటీ గల పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలను తయారు చేస్తూ మార్కెట్లోకి



దూసుకుపోతుంది. మహారాష్ట్రలో ప్రారంభమైన దేశాయ్ పెటారా పరిశ్రమను తెలంగాణాలోని వరంగల్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ నిర్మల్ తదితర పట్టణాలలో విస్తరించడంతో రానున్న రోజుల్లో బీడీ కార్మికులకు ఎంతో ఉపాధి మారనుంది. నిజాంపేట దేశ బీడీ కంపెనీలో దాదాపు 3,000 మంది లేబరు కార్మికులు పనిచేస్తున్నారు. టేకిదారులు 44 మంది ప్యాకర్స్ 12 మంది, 35 గ్రామాల నుంచి బీడీ గంపలను నిజాంపేటకు తీసుకు వస్తారు. దేశాయి బీడీ కంపెనీ వలన ఎంతో మంది ఉపాధి పొందుతున్నారు. అదే మాదిరిగా తినుబండారాలను కూడా మంచి క్వాలిటీతో తక్కువ ధరకు ఎక్కువ రావడంతో ఇప్పటికే కిరాణా షాపులో ఉన్న బీడీ కార్మికులు తమ తమ వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. దేశాయ్ కంపెనీలో పనిచేస్తున్న బీడీ కార్మికులకు ఐదు శాతం డిస్కౌంట్తో పలు రకాల తినుబండారాలను అందిస్తుంది. ఇప్పటికే మొదటి విడత టమాటా చిప్స్, పుదీనా చిప్స్, ఆల్ మిక్స్ ముందాల్, వంటి ప్యాకెట్లను మార్కెట్లో ఐదు రూపాయలు ఉండగా కార్మికులకు ఐదు శాతం డిస్కౌంట్తో నాలుగు రూపాయల 50 పైసలకు పది రూపాయలు ఉన్న ప్యాకెట్ను తొమ్మిది రూపాయలకి అందజేస్తుంది. ప్రతిరోజు తమపిల్లలకు కిరాణా షాపులలో నాణ్యత లేని వివిధ రకాల తినుబండారాలను ఐదు పది రూపాయలు పెట్టి కొనుగోలు చేయాల్సిన వస్తుందని ఇప్పుడు మేము పనిచేసే కంపెనీలోనే దేశాయి కంపెనీ వారు ఐదు శాతం సబ్సిడీతో మంచి రుచికరమైన నాణ్యతమైన ప్యాకెట్లను అందజేయడం వల్ల మాతోపాటు మా పిల్లలు కుటుంబ సభ్యులు ఇష్టంతో తింటున్నారని ఇంకా కావాలని అడుగుతున్నారని కార్మికులు తెలిపారు. మొదటగా ప్యాకెట్లను మాకు పరిచయం చేశారు. వాటిని తిన్న తర్వాతనే మా కుటుంబ సభ్యుల సూచనల మేరకు మళ్లీ మళ్లీ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నామని కార్మికులు తెలిపారు. మునుముందు ఇంట్లో కుటుంబాలకు ఉపయోగపడే నాణ్యమైన వస్తువులను అందిస్తే బాగుంటుందని కార్మికులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ మార్కెట్లో దొరికే వాటికంటే తక్కువ ధరకే లభిస్తుందని ఎంతో మందికి ఉపాధి కూడా దొరుకుతుందని కార్మికులు అభిప్రాయపడుతున్నారు.

గజ్వేల్లో మహాజన్ సంపర్క్ అభియాన్


నవ తెలంగాణ-గజ్వేల్



మహాజన్ సంపర్క్ అభియాన్లో భాగంగా బీజేపీ గజ్వేల్ నియోజకవర్గ మోర్చా సంయుక్త సమ్మేళనంలో పాల్గొని అనంతరం రైల్వే స్టేషన్ సందర్శించిన బిజెపి జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర సహ ఇంచార్జ్ అరవింద్ మీనన్కు బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి , మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రామ్మోహన్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఎల్లు రామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పేర్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, జిల్లా అధికార ప్రతినిధి నందన్ గౌడ్, రాష్ట్ర నాయకులు కప్పర ప్రసాద్ రావు,దారం గురువారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ వకతం సాయి, కో కన్వీనర్లు ఎలుకంటి సురేష్, బండారు మహేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ యాదవ్, గజ్వేల్ నియోజకవర్గ మండల అధ్యక్షులు ఉప్పల మధుసూదన్, పంజాల అశోక్, కోదండమ్ శ్రీనివాస్, మన్నెం శశిధర్ రెడ్డి, శ్రీరామ్ శ్రీకాంత్ నరేంద్ర చారి, మహేష్, మోర్చా అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎంపీ ఇంటిపై ఐటి దాడులు బీజేపీ కక్ష సాధింపు చర్య

నవతెలంగాణ-మర్కుక్



బీఆర్ఎస్ పార్టీకి దేశంలో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక బీజేపీ ప్రభుత్వం కేంద్ర సంస్థలతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ తెలంగాణలో ఉన్న ఎంపీల ఇండ్లపై ఐటి ఈడి దాడులు నిర్వహించటం బీజేపీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని మర్కుక్ ఎంపీటీసి ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్ అన్నారు. గురువారం నవతెలంగాణతో మాట్లాడుతూ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఇంటిపై ఐటి దాడులు నిర్వహించటం బీజేపీ పనేనన్నారు. రాజకీయ లబ్ది కోసం రాష్ట్రంలో బీజేపీ దిగజారుడు రాజకీయాలు చేస్తుందన్నారు. దేశంలో బీజేపీ చేస్తున్న అరచాకాలను ప్రజలు గమనిస్తునరన్నారు.

బీజేపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

బీజేపీ జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్

నవ తెలంగాణ - సిద్దిపేట



బీజేపీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరగుతుందని బీజేపీ జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్ అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్లో భాగంగా గురువారం సిద్దిపేటలోని రైస్ మిల్ అసోసియేషన్లో జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకుల సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనే నినాదంతో అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తుందన్నారు. అన్నదాతలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురుగా 2023 -24 సీజన్ కు పలు పంటల మద్దతు ధరలు పెంచి రైతులకు భరోసా ఇచ్చింది అన్నారు. త్రిబుల్ తలాక్ చట్టం తీసుకువచ్చి ముస్లిం మహిళలకు న్యాయం చేసిందని చెప్పారు. అయోధ్యలో ఎన్నో ఏండ్లు గా ఎదురుచూస్తున్న రామ మందిరం నిర్మాణానికై కేంద్ర ప్రభుత్వం సమస్యను సామరస్య పూర్వకంగా పరిష్కరించిందన్నారు. కరోనా కష్టకాలం నుండి నేటి వరకు ఉచితంగా పేదలకు రేషన్ బియ్యం సరఫరా చేస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కిందన్నారు. రాష్ట్రంలో దశాబ్ద ఉత్సవాల పేరుతో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న హంగామా వల్ల కోట్లాది ప్రజాధనం వృధా అవుతుందని విమర్శించారు. రైతులకు ఏం చేశారని దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రహదారుల విస్తరణకు కేంద్రం తెలంగాణకు కోట్లాది రూపాయలు ఇచ్చిందన్నారు. అమృత పథకంలో భాగంగా సిద్దిపేట అభివృద్ధికి కూడా కేంద్రం భారీగా నిధులు ఇచ్చిందని చెప్పారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అత్యధిక సీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండి పార్టీ కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల ఇంచార్జ్ గంగాడి మోహన్ రెడ్డి, విద్యాసాగర్, వంగ రామచంద్రారెడ్డి, రామచంద్రరావు, ఉపేందర్ రావ్, చంద్రశేఖర్, భూపతి, చింత సంతోష్, పత్రి శ్రీనివాస్, వెంకటేశం, శ్రీనివాస్, గుండ్ల జనార్ధన్, బైరీ శంకర్, వేణుగోపాల్, అరునారెడ్డి, ఇంద్రాణి, సుగుణ తదితరులు పాల్గొన్నారు.